

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
సోమవారం | 20 నవంబర్ 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు చేసింది శూన్యం

- కోరేగడ్డ నిర్వాసితులు, వరద బాధితుల సమస్యలపై పోరాడిన సీపీఐ(ఎం)ని గెలిపించండి

12లో...



ఎమ్మెల్యే కందాళతోనే మేము

- జుజ్జుల్ రావు పేట యువత బిఆర్ఎస్‌లోకి...
- ఎన్నో సేవా కార్యక్రమాలు చేశా
- ఎమ్మెల్యే కందాళ

12లో...





రామయ్యపై వివక్షత

- దర్శనం చేసుకోని కేటీఆర్ • రోడ్ షో విలువ 300

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

అందరూ ఊహించినట్టుగానే భద్రాద్రి రామయ్యపై గులాబీ నేతల వివక్షత మరోసారి బయటపడింది. భద్రాచలం ప్రజల ఓట్లను అడిగేందుకు ఎన్నికల ప్రచార నిమిత్తం భద్రాచలానికి వచ్చిన ముఖ్యమంత్రి తనయుడు కల్వకుంట్ల తారక రాముడుకి భద్రాద్రి రామయ్యని దర్శించుకునే తీరిక లేకుండా పోయింది. భద్రాద్రి రామయ్యను దర్శించుకోకుండా ఈ ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీయటమే కాకుండా భద్రాచలంలో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తేనే రామయ్య దర్శనానికి వస్తానన్న అహంకార పూరిత వ్యాఖ్యలతో మరోసారి భద్రాచల రామయ్య పట్ల కల్వకుట్ల కుటుంబ వైఖరి బయటపడింది. పసలేని ప్రసంగంతో పాటు హరీబుర్రీగా పర్యటన ముగించుకొని వెళ్లిపోయారు.

కేటీఆర్ రోడ్ షో విలువ 300

మొదటిసారి భద్రాచలం పర్యటనకు వస్తున్న కేటీఆర్ రోడ్డు షోను ఎలాగైనా విజయవంతం చేయాలన్న ఆ పార్టీ నాయకత్వం ప్రజలను రాజకీయ కూలీలుగా మార్చి 300 రూపాయలు చెల్లించి మీటింగ్ కి తీసుకొచ్చారు. రాత్రి నుండే దళారులు

మిగతా 3లో...



సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్ గెలుపు దిశగా దూసుకుపోతున్నారు. నామినేషన్ అనంతరం మధిర నియోజకవర్గంలోని ఐదు మండలాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆర్థిక బలం, అంగ బలం, అధికార బలం గల కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులతో నువ్వా నేనా అనే విధంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పాలడుగు భాస్కరకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు జన సమీకరణ కోసం ధన బలాన్ని ప్రయోగిస్తుండగా పాలడుగు భాస్కర్ మాత్రం సీపీఐ(ఎం), సీఐటియు పోరాటాల బలంతో ముందుకు దూసుకుపోతున్నారు.



గెలుపు దిశగా పాలడుగు భాస్కర్ అడుగులు

- ప్రజా బలమే నా ఆస్తి, ఆదాయం..
- బోడేపూడితో మధిరలో అభివృద్ధి ప్రారంభం
- మరణంతో నిలిచిన అభివృద్ధి...
- తిరిగి 'పాలడుగు'తోనే ప్రారంభం
- కలిసి రానున్న కార్మిక ఉద్యమాలు, పోరాటాలు
- సీపీఐ(ఎం) అభ్యర్థికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

నవతెలంగాణ-బోనకల్

మధిర నియోజకవర్గంలో మూడుసార్లు బోడేపూడి వెంకటేశ్వరరావు విజయం సాధించి నియోజకవర్గ అభివృద్ధిని ప్రారంభించారు. ఎమ్మెల్యే అంటే ఎలా ఉండాలో ప్రజలకు సేవ చేసి చూపించారు. కాని బోడేపూడి మరణంతో అనేక ఎన్నికలు జరిగినప్పటికీ బూర్జువా పార్టీలకు చెందిన అభ్యర్థులే విజయం సాధిస్తూ వచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క మూడుసార్లు విజయం సాధించినప్పటికీ నియోజకవర్గ అభివృద్ధి సాధించలేదు. ప్రస్తుతం మధిర నియోజకవర్గానికి సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్, కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క, బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు మధ్య ప్రధాన పోటీ జరుగుతుంది. మల్లు భట్టి విక్రమార్క కంటే ముందు టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన కొండ బాల కోటేశ్వరరావు కూడా మధిర అభివృద్ధి గురించి పట్టించుకోలేదు. అంటే 20 ఏళ్లుగా మధిర నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదు. కారణం మధిర నియోజకవర్గానికి

మిగతా 3లో...





హైదరాబాద్ జిల్లా జడ్జిగా భద్రాద్రి వాసికి పదోన్నతి

- మండా వెంకటేశ్వరరావుకు ఘన సత్కారం
- సన్మాన సభలో పాల్గొన్న ప్రముఖ న్యాయమూర్తులు

9లో...



దేశంలో కేరళ తరహా పాలన అందిస్తాం..

తమ్మినేనిని అసెంబ్లీకి పంపించండి

- సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు విజయరాఘవన్

భవిష్యత్తు కమ్యూనిస్టులదేనని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు విజయరాఘవన్ అన్నారు. పాలేరు సీపీఐ(ఎం) అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలంలోని తల్లంపాడు, పొన్నెకల్లు, మద్దులపల్లి, తెల్దారుపల్లి గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్దారుపల్లి గ్రామ ప్రజలు తమ్మినేనికి భారీ ర్యాలీతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తమ్మినేని వెంకట్రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో విజయ రాఘవన్ మాట్లాడారు.

మెయిన్‌లో...

అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

- పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయమని బీఆర్ఎస్ పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నరసింహాపురం, వరంగల్ క్రాస్ రోడ్డులోని మారుతినగర్, శ్రీ రామ్ నగర్ కాలనీలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కందాళ మాట్లాడారు. తనపై పోటీచేస్తున్న అభ్యర్థి ఈ ప్రాంతం వ్యక్తి కాదని, ఈ ప్రాంత ప్రజలంటే ఆయనకి చిన్నచూపు అన్నారు. డబ్బు సంచులు తీసుకొచ్చి పంచుతున్నా అంటూ తనపై విమర్శలు చేసిన వ్యక్తి డబ్బులే అధికారులు పట్టుకున్నారని గుర్తుచేశారు. తెలంగాణ రాకముందు గ్రామాలు ఎలా ఉన్నాయి...తెలంగాణ వచ్చిన తరువాత గ్రామాలు



ఎలా ఉన్నాయో ప్రజలు గమనించాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయగలిగేది ఒక్క కేసీఆర్ మాత్రమే అన్నారు. రైతు రుణమాఫీ ఇప్పటి వరకు ఎనభై శాతం పూర్తయిందని, మిగిలినవి కూడా ప్రాసెస్లో ఉన్నాయని వివరించారు. ఎన్నికల అనంతరం నియోజకవర్గం మొత్తం దళిత బంధు పథకం వర్తింపజేస్తామన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం, ప్రజల కోసం పనిచేసే ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు. పాలేరు ప్రజలు కారు గుర్తుపై "ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ లో చేరిన పలువురికి కండువాలు కప్పి పార్టీలోకి కందాళ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, ఎంపీపీ బెల్లం ఉమ, జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బెల్లం వేణు, నాయకులు మైబెల్లి, గూడ సంజీవరెడ్డి, గుడిబోయిన దర్గయ్య, ఆనంద్, ముత్యం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో ఉండే అభ్యర్థి వీరభద్రంని గెలిపించండి

నవతెలంగాణ-కొణిజర్ల



వైరా నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో ప్రజా సమస్యలపై సమగ్రమైన అవగాహన కలిగిన నాయకుడు, ప్రజల పక్షాన గళం ఎత్తే దమ్ము ధైర్యం ఉన్న సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంను ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థి సతీమణి భూక్యా విజయ భాయ్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అవకాశవాద, రాజకీయాలు, డబ్బు రాజకీయాలను ఓడించి పోరాడే అభ్యర్థి గెలిపించాలని కోరారు, నియోజకవర్గంలో అనేక సమస్యల పై పోరాడిన చరిత్ర భూక్యా వీరభద్రం నికి ఉందని గుర్తు చేశారు. సీపీఐ(ఎం) గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని తప్పకుండా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగి ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లిపాక పద్మ, జరపల ప్రకాషం, శ్రీలత, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ముదిగొండ



సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయాన్ని కాంక్షిస్తూ మండలపరిధిలో వెంకటాపురం, ముదిగొండ, రాఘవాపురం, బిసి కాలనిలలో ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ ఇంటింటికి తిరుగుతూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి పాలడుగు భాస్కర్‌ని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, నాయకులు రాయల శ్రీనివాసరావు, నెమలి సైదులు, బట్టు రాజు, మెట్టెల సతీష్, ఇరుకు నాగేశ్వరరావు, కట్టకూరి ఉపేందర్, బంక శ్రీను, కుర్రి ఉపేందర్, దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యం ప్రజల చెంతకు చేరాలంటే అసెంబ్లీలో ప్రశ్నించే గొంతులుండాలి

- సీపీఐ(ఎం) వైరా అభ్యర్థి భూక్యా వీరభద్రంకు ఓట్లు వేసి గెలిపించాలి
- బోడేపూడి వైద్య శిబిరం సభలో చీకటి భారవి, బొంతు రాంబాబు

నవతెలంగాణ-వైరాటౌన్



విద్య, వైద్యం ప్రజల చెంతకు చేరాలంటే అసెంబ్లీలో ప్రశ్నించే గొంతులు ఉండాలని ప్రముఖ వైద్యులు చీకటి భారవి, బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ప్రతి నెల మూడో ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో జరిగే వైద్య శిబిరం సందర్భంగా డాక్టర్ చీకటి భారవి, బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం నాణ్యమైన విద్య, వైద్యం ప్రజలకు అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ యుగంలో కార్పొరేట్ సంస్థల గుత్తాధిపత్యం విద్యా వైద్యం పైన కనబడుతుందని తెలిపారు. ప్రజా సమస్యలపైన నికరంగా పోరాడుతున్న వైరా అసెంబ్లీ నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం, డాక్టర్ జట్ల రంగారావు, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, సుంకర సుధాకర్, మాజీ ఎంపిపి బొంతు సమత, యనమద్ది రామకృష్ణ, గుడిమెట్ల రజిత, మాదినేని రజినీ, గుడిమెట్ల మోహన్ రావు, మల్లెంపాటి ప్రసాదరావు, శీలం నారాయణరెడ్డి, పాసంగులపాటి చలపతిరావు, అనుమోలు రామారావు, మాదినేని ఉదయ్, కంభంపాటి సత్యనారాయణ, పూనాటి సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేసి సండ్రను గెలిపించండి : సుధాకర్

కల్లూరు : కారుగుర్తుకు ఓటేసి సండ్ర వెంకటవీరయ్యను గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కొండూరు సుధాకర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కప్పల బంధం గ్రామంలో 20 కుటుంబాలు కొండూరు సుధాకర్ అధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి టిఆర్ఎస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. కప్పల బంధం బత్తులపల్లి గ్రామాల్లో బి ఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బత్తులపల్లి సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, కప్పల బంధం సర్పంచ్ నందిగాం ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపించండి

- సీపీఐ(ఎం) ఇల్లందు అభ్యర్థి దుగ్గి కృష్ణ

నవతెలంగాణ-కామేపల్లి



ఎర్రజెండాను ఆదరించి సీపీఐ(ఎం) సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి అని సీపీఐ(ఎం) ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థి కృష్ణ కోరారు. కామేపల్లి మండల పరిధిలోని హరిచంద్రాపురం, శ్రీరామ్‌నగర్, జింకల బంజర కొత్తలింగాల, ఊట్కూరు, కామేపల్లి గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఓటర్లను ఓట్లు అడిగారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తనకు అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు . పార్టీలు మారేవారికి బుద్ధి చెప్పి తమకు ఓటు వేయాలని కోరడంతో ప్రజలు ఓటర్లు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసేందుకు అందరూ పెద్దపెట్టునా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కామేపల్లి మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి, గుండా వెంకటరెడ్డి, బాధావత్ శ్రీను, వింజం నాగభూషణం, కాటినేని కృష్ణమూర్తి, ఉపతల వెంకన్న, ఏర్పుల శాంతయ్య, భావుసింగ్, రమణ కిన్నెర రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రిగా ఖమ్మం ప్రజలు గర్వపడేలా పని చేశా



- నేను చేసిన అభివృద్ధిని అతను చేశానని చెప్పుకోవడం సిగ్గు చేటు
- ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ

నవతెలంగాణ-ఖమ్మం

మంత్రిగా ఖమ్మం ప్రజలు గర్వపడేలా పని చేశా.. తలదించుకునేలా కాదు అని, నేను చేసిన అభివృద్ధిని అతను చేశాను అని చెప్పుకోవడం సిగ్గు చేటు అని బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఆదివారం ఖమ్మంలోని రామచంద్రయ్య నగర్‌లో మోతుకూరు నర్సింహా రావు, శివరామయ్య కుటుంబాల అధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ అజయ్.. ఖమ్మం ప్రజలు గర్వపడేలాగే పని చేశానే తప్ప తల దించుకునే లా పని చేయలేదు.. కేవలం ఖమ్మం అభివృద్ధి కోసమే తపన పడ్డా అని అన్నారు. ఎవరిని నొప్పించక, అందరి ఆమోదంతో గడచిన 10ఏళ్లలో ఖమ్మం స్వరూపాన్ని పూర్తిగా మార్చగలిగినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. నేను ఇక్కడి వాడిని, ఇక్కడే పుట్టిన ఇక్కడే పెరిగిన ఖమ్మం గురించి ప్రతి అణువు, ప్రతి అంశం నాకు తెలుసు అని, దాన్ని దృష్టిలో ఉంచుకుని నా ఖమ్మం కు ఏదైనా చేయాలి అన్న కసి రాజకీయాలకు వచ్చిన అని తెలిపారు. కానీ ఖమ్మంలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కేవలం తన రాజకీయ స్వార్థంతో ఇక్కడ పోటీలో దిగి మళ్ళీ జరిగిన అభివృద్ధిని విచ్ఛిన్నం చేయడానికి సిద్ధం అయ్యారని ఆరోపించారు. విజ్ఞులైన ఖమ్మం ప్రజలు అభివృద్ధి కాంక్షించే అజయ్ అన్నను ప్రోత్సహించి కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, సిడబ్ల్యుసి చైర్మన్ గుంటుపల్లి భారతి రాణి, నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, నల్లమోతు రఘు, మందడపు సత్యనారాయణ, నల్లమోతు భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్‌ని చంపేస్తామని బీఆర్ఎస్ నేతలు బెదిరించారు

- అధికార అహంకారంతో ఆర్య వైశ్యులను బెదిరిస్తున్నారు
- ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ-ఖమ్మంకార్పొరేషన్



కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్‌ని అధికార బీఆర్ఎస్ నేతలు చంపేస్తామని బెదిరించారని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజవర్గ అసెంబ్లీ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంచలన ఆరోపణలు చేశారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక త్రీ టౌన్ ప్రాంతంలో ఆదివారం వాసవి గార్డెన్‌లో ఏర్పాటుచేసిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజవర్గ అసెంబ్లీ అభ్యర్థి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. అధికార అహంకారంతో కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్‌ని, ఆర్య వైశ్యులను అధికార బీఆర్ఎస్ నేతలు బెదిరిస్తున్నారని ఆరోపించారు. తన నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ఆర్య వైశ్యులు నాకు మద్దతుగా నిలిచారని తెలిపారు. వారి ఆత్మ గౌరవం గురించి తెలియని వారు విర్రవీగుతున్నారు. కాంగ్రెస్ లో చేరిన ఓ కార్పొరేటర్‌ను చంపేస్తామని బెదిరించారు. ఖమ్మం చరిత్రలో ఏనాడైనా ఇలాంటి అరాచకం చూశామా..? నగర అభివృద్ధిపై చర్చకు వచ్చే దమ్ముందా..? గోళ్ళపాడు ఛానల్ కాంట్రాక్టర్‌ను బెదిరించి రూ.70 కోట్ల పని రూ.170 కోట్లకు పెంచి దోచుకున్నారని విమర్శించారు. ఖమ్మంలో అభివృద్ధి పై చర్చకు వచ్చే దమ్ముందా అని ఛాలెంజ్ చేశారు. ప్రకాశ్ నగర్ బ్రిడ్జి...బై పాస్ బ్రిడ్జి...మార్కెట్ నిర్మాణం..ఆర్వోబీ హాస్పిటల్స్ నిర్మాణం చేసిన చరిత్ర నాది అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు నా పూర్తి మద్దతు ఇస్తాం అని అన్నారు. అరాచకం అవినీతి అక్రమ కేసులు లేని ప్రశాంతమైన ఖమ్మం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి తుమ్మల కోరారు. ఈ కార్యక్రమంలో తిలక్, మధు, పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మట్టా రాగమయికి ఓటు వేసి గెలిపించండి

నవతెలంగాణ-కల్లూరు

తెలుగుదేశం సిపిఐ అలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టారాగమయ్య దయానంద్‌ని హస్తం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, తెలుగుదేశం నాయకులు కట్ల గోపాలరావు కోరారు. ఆదివారం పట్నంలోని పలు వీధుల్లో ఇంటింటి ప్రచారంతోపాటు గ్రూపు సమావేశాలు నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు బోనకల్‌కు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు విజయ రాఘవన్

నవతెలంగాణ-బోనకల్

సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ అభ్యర్థి, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ విజయం కోరుతూ సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు విజయ రాఘవన్ సోమవారం మండల పరిధిలోని గోవిందాపురం ఎల్, లక్ష్మీపురం, తూటికుంట్ల గ్రామాల్లో జరిగే ఎన్నికల ప్రచార సభలో పాల్గొంటారని ఆ పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు తెలిపారు. అదేవిధంగా పాలడుగు భాస్కర్ ఉదయం 7 గంటలకు జానకీపురంలో ఎన్నికల ప్రచారం ప్రారంభం అవుతుందని తెలిపారు. చిన్న బీరవల్లి, సీతానగరం, రావల్లి, బ్రాహ్మణపల్లి, రామాపురం, గార్లపాడు గ్రామాలలో పాలడుగు భాస్కర్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. ఆయా గ్రామాలలో సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు, సానుభూతిపరులు, మేధావులు, యువతి యువకులు పెద్ద సంఖ్యలో ఎన్నికల ప్రచార సభలలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

గెలుపు దిశగా పాలడుగు భాస్కర్ అడుగులు


ప్రచారంలో పాలడుగు భాస్కర్ (ఫైల్)


పాలడుగు భాస్కర్ ప్రచార సభలో మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్ రావు(ఫైల్)

(మొదటి పేజీ తరువాయి)
సీపీఐ(ఎం) ఎమ్మెల్యే లేకపోవటమేనని ప్రజలు అంటున్నారు. తిరిగి మధిర నియోజకవర్గంలో నిలిచిపోయిన అభివృద్ధి ప్రారంభం కావాలంటే సిపిఎం అభ్యర్థి పాలడుగు భాస్కర్ తోటే సాధ్యమవుతుందని ప్రజలు భావిస్తున్నారు. సిపిఎం అభ్యర్థికి పదవులు, సంపాదనలు ఉండవని కేవలం ఆ పార్టీ అభ్యర్థికి ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా ప్రజల మధ్య ఉంటూ పోరాటాలు నిర్వహిస్తారనే పేరు ఉంది. అందులో భాగంగానే బోడేపూడి వెంకటేశ్వరరావు వారసుడిగా పాలడుగు భాస్కర్ రంగంలో ఉన్నారు. సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాష్ట్రవ్యాప్తంగా ఆయన నిర్వహించిన పోరాటాలతోపాటు నియోజకవర్గంలో సిపిఎం నిర్వహించిన అనేక ఆందోళనలు, పోరాటాలు కలిసి వచ్చే అంశాలు. సిపిఎం నియోజకవర్గ వ్యాప్తంగా రైతు సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించింది. నియోజకవర్గం ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం. వ్యవసాయం మొత్తం సాగర నీటి పైనే ఆధారపడి ఉంది. ఈ కాలంలో సిపిఎం, సిపిఎం అనుబంధంగా ఉన్న తెలంగాణ రైతు సంఘం రైతుల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించింది. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, రైతుల పంటలకు పూర్తిస్థాయిలో సాగర్ నీటిని అందించాలని, అకాల వర్షాల వలన దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని అంటూ అనేక పోరాటాలు నిర్వహించింది. అదేవిధంగా సీఐటీయు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్నం భోజన కార్మికుల, గ్రామపంచాయతీ కార్మికుల, జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని పోరాటాలు జరిగాయి. ఈ పోరాటాల్లో ప్రత్యక్షంగా సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న పాలడుగు భాస్కర్ నియోజకవర్గ వ్యాప్తంగా పాల్గొన్నారు. వీరి సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపే సందర్భంగా జేఏసీ చైర్మన్ గా కూడా వ్యవహరించారు. ఒకవైపు మధిర నియోజకవర్గ వ్యాప్తంగా సిపిఎం నిర్వహించిన పోరాటాలు మరోవైపు పాలడుగు భాస్కర ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సాగిన పోరాటాలు పాలడుగు భాస్కర్ విజయంలో ప్రధాన పాత్ర పోషించనున్నాయని ప్రచారం జరుగుతుంది. బోనకల్ నుంచి ఖమ్మం రోడ్డు అత్యంత దారుణంగా, ప్రమాదకరంగా ఉన్నా మధిర నియోజకవర్గానికి పోటీ చేస్తున్న ప్రస్తుత ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క ప్రస్తుత జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఏనాడు పట్టించుకోలేదు. మధిర నియోజకవర్గంలో ఏ పదవి లేకపోయినా ప్రజా సమస్యలే ఏజెండాగా పోరాడుతున్న సీపీఐ(ఎం) బోనకల్ - ఖమ్మం ప్రధాన రోడ్డుకు వెంటనే నిధులు మంజూరు చేసి మరమ్మతు పనులు చేపట్టాలని చింతకాని మండలం పందిళ్ళపల్లి నుంచి నాగలవంచ వరకు పాదయాత్ర నిర్వహించింది. అధికారం ఉన్న ఇరువురు ఏ మాత్రం స్పందించలేదు. కనీసం రాజకీయ ప్రచారంలో ఆ ప్రధాన సమస్య గురించే మాట్లాడటం లేదు. బోడేపూడి వారసుడుగా పోటీ చేస్తున్న పాలడుగు భాస్కర్ మధిర నియోజకవర్గ అభివృద్ధి తన ధ్యేయమంటూ, బోడెపుడే తన స్ఫూర్తి అంటూ నియోజకవర్గ వ్యాప్తింగా గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బోనకల్ - ఖమ్మం ప్రధాన రోడ్డుకి ప్రభుత్వంతో పోరాడి నిధులు తెచ్చి మరమ్మత్తు పనులు చేయిస్తానని ఎన్నికల ప్రచార సభలలో వాగ్దానం చేస్తున్నారు. ప్రచారానికి ఆయా గ్రామాల నుంచి పాలడుగు భాస్కర్‌కు విశేష ఆదరణ, మద్దతు లభిస్తుంది. పేద ప్రజల అండతో, సహకారంతో ఆర్థిక బలం లేకపోయినా ప్రజాబలం, ప్రజా మద్దతుతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచార రంగంలో దూసుకుపోతున్నారు. తనకు సొంత ఆస్తి అంటూ ఏమీ లేదని, వేరే ఇతర ఆదాయం లేదని, తనకు ప్రజలే ఆస్తి అని, ప్రజలే తన ఆదాయం అంటూ ప్రచార రంగంలో దూసుకుపోతున్నారు. పాలడుగు భాస్కర్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నిర్వహించిన పోరాటాల ఫలితంగా అనేకమంది కార్మికుల ఆలోచనలలో ఈ సారి మార్పు కనిపిస్తుందని, ఈ మార్పు పాలడుగు భాస్కర్ విజయానికి దోహదపడుతుందని కార్మికులు భావిస్తున్నారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే ఉంటేనే సాగర్ నీరు వస్తాయని లేకపోతే రావని సాగర్ నీరు రావాలంటే మధిర నియోజకవర్గంలో పాలడుగు భాస్కర్ గెలవాలని అన్నదాతలలో కూడా మార్పు కనిపిస్తుంది. గత 20 ఏళ్లుగా ఎమ్మెల్యేలుగా గెలిచిన ఎవరు రైతు సమస్యల గురించి పట్టించుకోలేదనే వాదన రైతుల నుంచి బలంగా వస్తుంది. సిపిఎం ఎమ్మెల్యే అయితే ప్రభుత్వంతో పోరాడి, కొట్లాడైనా సాగర్ నీటిని తీసుకువస్తారని, అదేవిధంగా నిధులు తీసుకువచ్చి మధిరను అభివృద్ధి చేస్తారని ప్రజల నుంచి వ్యక్తం అవుతుంది. అందుకు అనుగుణంగానే భాస్కర్ తన ఎన్నికల ప్రచార సభలలో మాట్లాడుతున్నారు. బూర్జువా పార్టీల అభ్యర్థులకు తాను తక్కువేమీ కాదనే విధంగా పాలడుగు భాస్కర్ తోపాటు సీఐటియు జాతీయ స్థాయి నాయకులు మందడపు సాయిబాబు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు ఆయా మండలాల కార్యదర్శులు విస్తృతంగా గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తున్నారు. మధిర నియోజకవర్గంలో సిపిఎం ఒక బలమైన శక్తిగా ఉండటం, మూడుసార్లు సిపిఎం ఎమ్మెల్యేగా బోడుపుడి వెంకటేశ్వరరావు విజయం సాధించటం, మరో రెండు సార్లు కట్టా వెంకట నరసయ్య విజయం సాధించడం పాలడుగు భాస్కర్‌కు కలిసి వచ్చే అంశాలు. ఈ విధంగా పాలడుగు భాస్కర్ విజయ అవకాశాలపై ఎక్కువగా ప్రభావం చూపుతుండటంతో గెలుపు దిశగా అడుగులు పడుతున్నాయి. సీపీఐ(ఎం) అభ్యర్థి విజయంతోటే మధిర అభివృద్ధి తిరిగి ప్రారంభం అవుతుందనే ప్రచారం ప్రజలలో విస్తృతంగా వెళుతుంది. ఆర్థిక బలం ఉన్న ఎమ్మెల్యేలు కాదు మనకు కావలసింది ప్రజా సమస్యలపై పోరాడే ప్రజాప్రతినిధి కావాలని ప్రజలలో మార్పు వస్తుందని, అదే మార్పు ప్రజల నుంచి స్పష్టంగా వస్తే పాలడుగు భాస్కర్ విజయం నల్లేరు మీద నడకేనని రాజకీయ విశ్లేషకులు, మేధావులు, వివిధ రంగాల కార్మికులు, రైతులు, ప్రజలు అంటున్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడిస్తాం.. : పొన్నం వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు



గతంలో మన ప్రజాప్రతినిధులు కృషి, ప్రజలలో ఉండి ప్రజల కోసం చేస్తున్న ఉద్యమాలు, ఉక్కు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు, దీని ఆధారంగా ముందుకు సాగుతున్నాం. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ వాళ్లు కేవలం డబ్బులను, మందు సీసాలను నమ్ముకున్నారు. ఏ పూటకా పూట లక్షల రూపాయలు తోటి బేరాలు సాగిస్తున్నారు. కొంతమంది ఉదయం ఒక కండవా సాయంత్రం ఒక కండువని ఊసరవెల్లిలాగా మార్చుతున్నారు. సీపీఐ(ఎం) ఆ రీతిగా కాకుండా ప్రజలను ప్రజా ఉద్యమాలను నమ్ముకొని ముందుకు సాగుతుంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఈ ఎన్నికల లో కచ్చితంగా ఓడిస్తాం.



కేసీఆర్ మాటతప్పడు మడమ తిప్పరు

- ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసి తీరుతా

- రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి

నవతెలంగాణ-వేంసూరు

కేసీఆర్ హామీ ఇస్తే మాట తప్పరు మడమ తిప్పరు ఆయన ఇచ్చిన అవకాశంతోనే మిమ్మల్ని కలిసి అదృష్టం నాకు దక్కిందని రాజ్యసభ సభ్యులు పారిశ్రామికవేత్త బండి పార్థసారథి రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని భీమవరం, లింగపాలెం, వేంసూరు, రాయుడుపాలెం గ్రామాలలో ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ ద్వారా నా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కారం అయ్యేందుకు ముఖ్యమంత్రితో కొట్లాడి సాధించుకోచే బాధ్యత నేను తీసుకుంటానని అన్నారు. వేంసూరు మండల కేంద్రం అయినప్పటికీ అభివృద్ధిలో వెనకబడిపోవడం బాధాకరంగా ఉందని ముఖ్యమంత్రిని కలిసిన ప్రతి సందర్భంలోనూ వెనకబడిన మండలాన్ని గుర్తించాలని కోరడం జరుగుతుందని తెలిపారు. ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి ఎవరైతే అభివృద్ధి చేస్తారో వారిని ఆదరించినట్లయితే ప్రజలకు మంచి జరుగుతుందని అన్నారు. కష్టాన్ని నమ్ముకున్న వారిని ప్రతిఫలం ఎలా ఉంటుందో మీ ఎమ్మెల్యే కూడా రానున్న కాలంలో మంత్రిగా చూసే అదృష్టం మీకు దక్కుతుందని నారద మునిలా మీ ఎమ్మెల్యే కష్టపడి తిరిగే వ్యక్తి మీకు దొరకటం అదృష్టంగా నేను భావిస్తున్నానని అన్నారు. కంచర్ల కృష్ణ ప్రమాదంలో రెండు కళ్ళు కోల్పోయిన అతనికి 50 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామాలలో కావలసిన మౌలిక వసతులు కల్పించడానికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, దొడ్డ వెంకటకృష్ణారెడ్డి, శంకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, గరిగంటి మౌనిక, రాంబాబు, ఎర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముత్తారంలో బీఆర్ఎస్‌లోకి చేరిక

ముదిగొండ : మండల పరిధిలో ముత్తారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకు చెందిన ఆరు కుటుంబాలు వారు బీఆర్ఎస్ పార్టీలో చేరారని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకట్ గౌడ్ ఆదివారం తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు అమరగాని అంజయ్య, తాళ్ల వేణు, తాళ్ల అప్పారావు, కొమ్మినేని వినోద్, సుల్తాన్ వెంకటేష్, గాద శేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా మూడుసార్లు మధిరలో గెలిచిన మల్లు భట్టి విక్రమార్క మాగ్రామానికి ఎలాంటి అభివృద్ధి చేయలేదని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నచ్చి బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు నేలవల్లి చక్రధరరావు, నాయకులు నారపొంగు కిరణ్, అడపా నాగేంద్రబాబు, కొప్పుల నాగరాజు, బాబు పాల్గొన్నారు.

రామయ్యపై వివక్షత

మొదటిపేజీ తరువాయి

ద్వారా ప్రజలను కూలీలకు మాట్లాడి రోడ్ షోకి తరలించారు. మాట్లాడిన డబ్బులు చెల్లించలేదని పట్టణంలో పలు ప్రాంతాలలో బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకుల పైన ప్రజలు గొడవకు దిగారు.

మీడియాపై మరోసారి వివక్షత చూపిన తాత మధు

భద్రాచలం ఎన్నికల నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు తీసుకున్న నాటి నుండి అహంకారపూరిత వైఖరితో నియంతలా వ్యవహరిస్తున్న తాత మధు భద్రాచలం మీడియాపై కూడా తన వివక్షతను చూపించారు. కేటీఆర్ పర్యటన కవరేజ్ కోసం ఖమ్మం నుండి స్టాఫర్ల పేర్లతో విలేకరులను ప్రత్యేక వాహనంలో తరలించడమే కాకుండా వారిమట్టికే పాసులు జారీ చేసి వారికే విందును లక్ష్మీపురంలోని జడ్పిటిసి నివాసంలో ఏర్పాటు చేశారు. గతంలో ఎన్నికల ప్రచార రథాలను కూడా ఖమ్మం ప్రాంతం నుంచి తరలించిన తాత మధు అక్కడితన అనుచరులతోనే భద్రాచలం ఎన్నికల వ్యవహారాలన్నిటిని నిర్వహిస్తున్నారని విమర్శలు వస్తున్నప్పటికీ తీరు మారని తాత మధు విలేకరుల విషయంలోనూ భద్రాచలంపై తీవ్ర వివక్షతను ప్రదర్శించారు. తాత మధు నియంతృత్వ వైఖరిని పాత్రికేయులతో పాటు ఆ పార్టీ కార్యకర్తలే బహిరంగంగా విమర్శిస్తున్నారు.

పోలీసుల ఉత్సాహంతో రోడ్డు బ్రేక్ షో

చిన్న బాస్ ఎన్నికల రోడ్డు షోకి పోలీసులు అత్యుత్సాహ ప్రదర్శన చూపి రోడ్డు బ్రేక్ షో గా మార్చారు. అంబేద్కర్ సెంటర్‌కి మూడు వైపుల బారికెట్లు ఏర్పాటు చేసి వాహనదారులకు సాధారణ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెట్టారు. చర్ల నుండి వచ్చే వాహనాలను ఇండస్ట్రీ ఏరియాలో మళ్లించి కొత్త కాలనీ, అశోక్ నగర్ కాలనీ గుండ బస్టాండ్ వైపు పంపించారు. బ్రిడ్జి వైపు నుండి వచ్చే వాహనాలను కూడా అశోక్ నగర్ కొత్త కాలనీ వైపు ఉండి మళ్ళించడంతో నివాస ప్రాంతాలలో భారీగా ట్రాఫిక్ జామై ప్రజల తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చర్ల, దుమ్ముగూడెం ప్రాంతాల నుండి వివిధ అవసరాల కోసం భద్రాచలం వచ్చిన ప్రయాణికులు సుమారు మూడు గంటలసేపు ట్రాఫిక్ నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోపక్క రామాలయ పరిసర ప్రాంతాలు మొత్తం పోలీస్ దిగ్బంధంలో ఉండటంతో సాధారణ భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రామయ్య దర్శనానికి రాని కేటీఆర్ కోసం భక్తులను ఇబ్బందులకు గురి చేసిన పోలీసులపై ఆ ప్రాంత ప్రజలతోపాటు రామయ్య భక్తులు తీవ్రంగా మండిపడ్డారు. ఏదేమైనప్పటికీ ఎన్నికలలో లబ్ధి పొందేందుకు భద్రాచలం పర్యటనకు వచ్చిన కేటీఆర్ పసలేని ప్రసంగం తో పాటు రామయ్య పై చూపించిన వివక్షతతో ఈ ప్రాంత ప్రజలకు మరింత దూరమయ్యారని స్పష్టమవుతుంది. కేవలం ఓట్ల కోసమే వచ్చాను ఓట్లు వేస్తేనే భద్రాద్రి రామయ్య ను దర్శించుకుంటానన్నా కేటీఆర్ వ్యాఖ్యలతో భద్రాచల ప్రాంత ప్రజల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నట్టుగా తెలుస్తుంది. ఈ ప్రభావం 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తు కి తీవ్ర నష్టం చేకూరుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

చెరుకు టన్ను మద్దతు ధర రూ.3200

- రైతులకు ప్రోత్సాహం ఇస్తాం
- 1. 30 లక్షల టన్నుల చేరుకు క్రషింగ్
- పాత జోన్లు ఫ్యాక్టరీకి కేటాయింపు
- క్రషింగ్ ప్రారంభించిన వైస్ చైర్మెన్ నాగేశ్వరరావు

నవతెలంగాణ-కల్లూరు



2023-24 క్రషింగ్ సీజన్ సందర్భంగా కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ టన్ను చెరుకుకి 3200 రూపాయలు చెల్లించాలని నిర్ణయించిందని ఫ్యాక్టరీ వైస్ చైర్మన్ చల్లగొల్ల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఈ డ్రెస్సింగ్ సీజన్‌ను క్రషింగ్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడారు. ఈ క్రషింగ్ సీజన్‌లో 1.30 లక్షల టన్నుల చేరుకుని క్రషింగ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. వచ్చే క్రషింగ్ సీజన్ నాటికి చెరుకు పంట ఎక్కువగా సాగు చేయించి ఎక్కువ మొత్తం క్రషింగ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. గతంలో ఫ్యాక్టరీ పరిధిలో ఉన్న పాత జోన్‌లు అశ్వరావుపేట వైరా కుడి, మధిర,ఎర్రిపాలెం, మండలాలను రైతుల కోరిక మేరకు మళ్లీ కాకతీయ షుగర్ ఫ్యాక్టరీలో పరిధిలోకి కేటాయిస్తుంది నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ విషయంలో ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రభుత్వానికి అభినందనలు తెలిపింది. చెరుకు సాగు చేసి రైతులకు ఒక ఎకరానికి 4:30 అడుగులు దూరం చెరుకు నాటిన రైతులకు రెండు టన్నుల చెరుకు విత్తనం ఖరీదు చెల్లించడం జరుగుతుంన్నారు. 55 కిలోమీటర్లు దాటిన చెరుకు రవాణా ఉచితంగా ఇస్తుందని తెలిపారు. ఫ్యాక్టరీ ఆయకట్టు పరిధిలోని రైతులు చెరుకు సాగు చేసి ఫ్యాక్టరీ అందించే ప్రోత్సాహాలు అందుకోని ఫ్యాక్టరీ అభివృద్ధికి తోడ్పడాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ సివిల్ ఇంజనీర్ కొడాలి రఘునాధ బాబు, కే న్ అడ్వైజర్ మల్లికార్జునరావు, ఫ్యాక్టరీ సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయం కోరుతూ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-బోనకల్



సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయం కోరుతూ బోనకల్లు మండలంలోని పలు గ్రామాలలో సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రం బోనకల్ గ్రామంలో సీపీఐ(ఎం) బోనకల్ గ్రామశాఖ ఆధ్వర్యంలో పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది సీపీఐ(ఎం)కు చెందిన ఎమ్మెల్యేలు బోడేపూడి వెంకటేశ్వరరావు, కట్టా వెంకట నరసయ్యలు మాత్రమేనన్నారు. సాగర్ నీటి సమస్య బోడపూడి వెంకటేశ్వరరావు ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం రైతులకు రాలేదన్నారు. నిత్యం ప్రజా సమస్యల కోసం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి భాస్కర్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నిత్యం ప్రజల కోసమే పనిచేసే సీపీఐ(ఎం) మధిర అసెంబ్లీ అభ్యర్థి పాలడుగు భాస్కర్ సుత్తికొడవలి నక్షత్రం గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిల్లా విశ్వనాథం, ఉప్పర శ్రీనివాసరావు, భూక్యా జాలు, గుగులోత్ శ్రీను, బొబ్బిళ్లపాటి రాజు, నారపోగు జాన్సైమన్, ఆకెన వెంకన్న, ఉప్పర రేణుక, తిరుపతమ్మ, సూరపల్లి శివపార్వతి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ముష్టికుంట్ల, రావినూతల, చొప్పకట్లపాలెం తదితర గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

'బీసీ వ్యతిరేక బీఆర్ఎస్‌ని ఓడించండి'

నవతెలంగాణ-కల్లూరు

బీసీ వ్యతిరేక బీఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం కల్లూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దేశం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకల్లో అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. గొర్రెలు, చేపలు వలలు ఇస్తూ ఏదో బీసీ సమాజాన్ని ఉద్ధరిస్తున్నట్టు మాయ చేస్తున్న మాయల మరాఠీ కేసీఆర్‌ను గద్దె దించాలన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతుని కాంగ్రెస్ పార్టీకిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కాకర్ల రంగారావు, పిసిసి కార్యదర్శి సోమచంద్రశేఖర్, ఎస్టి రాష్ట్ర కార్యదర్శి భూక్య శివకుమార్, మండల నాయకులు ఏనుగు సత్యంబాబు, ప్రభాకర్ చౌదరి , అన్నం రాజు, మండల అధ్యక్షులు బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం అభివృద్ధి తప్ప ఇంకేం కోరికలు లేవు

- బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్



ఖమ్మం అభివృద్ధి తప్ప ఇంకేం కోరికలు లేవు అని బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక త్రీ టౌన్ ప్రాంతంలోని కిరాణా జంగిరీ మర్చంట్ హాల్ నందు కురువెళ్ళ ప్రవీణ్, దేవత అనిల్, వేములపల్లి నగేష్ అధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ పాల్గొని మాట్లాడారు. ఖమ్మంలో అభివృద్ధికి అహంకారానికి జరుగుతున్న పోరులో విజ్ఞులు నేను చేసిన అభివృద్ధిని చుసి ప్రోత్సహించి అభివృద్ధి వైపు నిలవాలని కోరారు. ఖమ్మం ప్రజల ఆకాంక్ష మేరకు రూ.2500 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి ప్రజల జీవన ప్రమాణాలు అనుగుణంగా అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించానని తెలిపారు. ఇక్కడి నుండి మార్కెట్ ను తరలించాలని ప్రయత్నం చేసిన కాంగ్రెస్ అభ్యర్థి మళ్ళీ నాపై పోటీ చేయడానికి వస్తున్నాడని రైతులు, కార్మికులు, కర్షకులు ప్రజలు ప్రశించాలని కోరారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ఖమ్మం త్రీ టౌన్ కు గుండెకాయ లాంటి మార్కెట్ ను ఇక్కడ నేను ఉన్న వరకు ఎక్కడికి పోదు అని స్పష్టం చేశారు. వర్తక, వాణిజ్య వ్యాపారులు తగిన నిర్ణయం తీసుకుని కారు గుర్తుపై ఓటు వేసి మీ అజయ్ అన్నని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మెన్ కురాకుల నాగభూషణం, వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ దోరేపల్లి శ్వేత, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్‌జెసి కృష్ణ, భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శి చిన్నికృష్ణారావు, మెంతుల శ్రీశైలం, వేములపల్లి వెంకటేశ్వర్లు, పారా నాగేశ్వరరావు, జీవీ మాల్ అధినేత ఉమా గాజుల మహేశ్వరరావు, ప్రముఖ వ్యాపారి ఈశ్వరప్రగాఢ హరిబాబు, రాయపుడి వెంకటరమణ, గార్లపాటి సంతోష్, కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్‌రావు, టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, గొడవర్తి శ్రీనివాస్, నున్నా మాధవరావు, మిట్టపల్లి శ్రీనివాస్, సత్యనారాయణ, బిచ్చాల తిరుమల రావు, మేకల సుగుణ రావు, డోకుపర్తి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

నీతివంతమైన పాలన అందించిన సీపీఐ(ఎం)కే ఓటేయండి

- ఎన్పీఆర్డీ రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగరాజు

నవతెలంగాణ-ఖమ్మం



ఖమ్మంలో నీతివంతమైన పాలన అందించిన సీపీఐ(ఎం)కే ఓటేయాలని ఎన్పీఆర్డీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, సీపీఐ(ఎం)టూ టౌన్ నాయకుడు డి.నాగరాజు పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మంలోని సీపీఐ(ఎం) ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో టూ టౌన్ వ్యాప్తంగా అన్ని డివిజన్లలో సీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్ సుత్తికోడవలి నక్షత్రం గుర్తుకు ఓటేయాలని ఇంటింటికీ తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళ సంఘం నాయకురాలు బీబీ తదితరులు పాల్గొన్నారు.

పదేండ్లు పేదలు అవస్థలు పడ్డారు

- పేదల జీవితాల్లో వెలుగుకు కాంగ్రెస్ గ్యారంటీలు
- కారేపల్లిలో మాలోత్ రాందాస్‌కు ఘన స్వాగతం

నవతెలంగాణ-కారేపల్లి



పదేండ్లు బీఆర్ఎస్ ప్రభుత్వ తీరుతో పేదలు అవస్థలు పడ్డారని వైరా నియోజవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్‌నాయక్ విమర్శించారు. ఆదివారం కారేపల్లి మండలం పాటిమీదిగుంపు, బాజుమల్లాయిగూడెం, చీమలపాడు, రేలకాయలపల్లి, చింతలతండా, మొట్లగూడెం, టేకులగూడెం, తొడితలగూడెం పంచాయతీ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పాటిమీదిగుంపులో రాందాస్‌నాయక్ ఘన స్వాగతం లభించింది. మహిళలు నృత్యాలు చేస్తూ పూల జల్లులు, మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాలోత్ రాందాస్‌నాయక్ మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగు నింపటానికి కాంగ్రెస్ 6 గ్యారంటీలను తీసుకవచ్చిందని తెలిపారు. పేదలు అవస్థలు తీరే రోజు వచ్చిందని, ప్రభుత్వ పథకాలలో పక్షపాతం చూపిన ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు పేదలకు దక్కలేదని ఉన్నవాళ్ల, పైరవీకారులకు, డబ్బులు ముట్టచెప్పిన వారికి మాత్రమే పథకాలు అందాయని ఆరోపించారు. నిత్యం మీతో ఉన్నావాడని, మీ సాధకబాధలు తెలిసిన నాకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యకమంలో సోసైటీ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు, సర్పంచ్ బానోత్ సక్రాం, టీపీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, గుగులోత్ శ్రీను, మల్లెల నాగేశ్వరరావు, మేదరి వీరప్రతాఫ్(టోనీ), పాటి నర్సయ్య, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సభ ఏర్పాట్లు పరిశీలించిన కొండబాల కోటేశ్వరరావు

నవతెలంగాణ-మధిర



బీఆర్ఎస్ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు విజయాన్ని కాంక్షిస్తూ ఈ నెల 21వ తేదీన మధిర పట్టణంలో జరగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను ఆదివారం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మొండితోక జయకర్, రంగిసెట్టి కోటేశ్వరరావ్ను, రావూరి శీను, అరిగి శ్రీను, కనుమూరు వెంకటేశ్వరరావు ,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో నికార్సైన నాయకులు లేరు

- నన్ను అవమానించిన కాంగ్రెస్ నాకవసరం లేదు
- మాజీమంత్రి, బీఆర్ఎస్ నేత సంభాని చంద్రశేఖర్

నవతెలంగాణ-సత్తుపల్లి



ప్రస్తుత కాంగ్రెస్ పార్టీలో నికార్సైన నాయకులు లేరని, డబ్బుకు, పైరవీలకు సీట్లమ్ముకుని నిబద్ధతగల నాలాంటి నాయకులను అవమాన పర్చారని మాజీమంత్రి, బీఆర్ఎస్ నాయకులు సంభాని చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం స్థానిక వేంసూరు రోడ్డులోని తాపీ వర్కర్ల భవనంలో బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో సంభాని మాట్లాడారు. 50 ఏండ్ల పాటు కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన నన్ను బాధించేలా అవమాన పర్చారన్నారు. నన్ను అవమాన పర్చిన కాంగ్రెస్ పార్టీతో తెగతెంపులు చేసుకున్నాని తెలిపారు. టిక్కెట్లు ప్రకటించాక కూడా నాలుగు రోజులు నాతో ఎవరూ మాట్లాడలేదన్నారు. నా రాజకీయ జీవితంలో అవినీతికి పాల్పడకుండా మచ్చలేని నాయకుడిగా కాంగ్రెస్‌లో పనిచేశానన్నారు. ఇన్ని దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన నేను బాధతోనే ఆ పార్టీని వీడానన్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు నాతో మాట్లాడారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పిలిపించుకొని మాట్లాడారన్నారు. బీఆర్ఎస్‌కు సేవలందించాలని కోరారని పేర్కొన్నారు. సత్తుపల్లిలో సండ్ర వెంకటవీరయ్య విజయం కోసం నాతో పాటు నా అభిమానులు పనిచేస్తారన్నారు. సత్తుపల్లిలో సండ్ర గెలవడం ఖాయమన్నారు. సండ్రలాంటి నిబద్ధతగల నాయకుడు సత్తుపల్లికి అవసరమని తెలిపారు. సండ్ర విజయాన్ని ఎవరూ ఆపలేరని ఆత్మ విశ్వాసంతో ఉన్నట్లు సంభాని అన్నారు. సండ్ర మాట్లాడుతూ తాపీ వర్కర్లకు నా వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. మీ సంఘ భవన ఏర్పాటులోనే నాదే ప్రముఖ పాత్ర ఉందన్నారు. భవిష్యత్తులో కూడా మీ అవసరాలకు అనుగుణంగా నా పని విధానం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మెన్ కూసంపూడి మహేశ్, ఆత్మ చైర్మెన్ వనమా శ్రీనివాసుదేవరావు, బీఆర్ఎస్ నాయకులు ఎస్కే రఫీ, మల్లూరు అంకమరాజు, కొర్రపాటి సాల్మన్‌రాజు, గోళ్ల అప్పారావు పాల్గొన్నారు.

తెలంగాణ నూర్ భాషా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ రహీం

నవతెలంగాణ-ఖమ్మం



ఖమ్మంలోని పెన్షనర్ భవనంలో ఆదివారం సంఘం సమావేశంలో కైకొండాయిగూడెం గ్రామానికి చెందిన డాక్టర్ రహీమ్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం రహీం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రహీం మాట్లాడుతూ తనకు అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపై పెట్టిన ఈ బాధ్యతను అంతఃకరణ శుద్ధితో రాగద్వేషాలకు అతీతంగా బంధుప్రీతి చూసుకోకుండా పనిచేస్తానని, సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాల్జాన్ భాష, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సొందుమియా, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జానీ బేగం, జిల్లా మహిళా అధ్యక్షురాలు సఖినాభి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై దాష్టీకం

- హాస్టల్లో రాత్రి వేళ దాడి
- భయం భయంగా గడిపిన చిన్నారులు

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మంలోని ఎన్ఎస్పి క్యాంపులో ఉన్న ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆనంద నిలయం బాలుర వసతి గృహంలో వసతి పొందుతున్న ముగ్గురు విద్యార్థులపై శనివారం రాత్రి హాస్టల్ సిబ్బంది దాడి చేసిన సంఘటన ఖమ్మంలో సంచలనం సృష్టించింది. అభం శుభం తెలియని చిన్నారులపై దొంగతనం నెపం వేస్తూ రాత్రివేళ విచక్షణ రహితంగా ఆ విద్యార్థులపై దాడి చేస్తున్నా పట్టించుకునే దిక్కు లేక వారు భయం భయంగా రాత్రి గడిపారు. ఎందుకు కొడుతున్నారని ప్రశ్నించేందుకు కూడా ఆ చిన్నారులకు ధైర్యం సరిపోని దుస్థితి ఆ వసతి గృహంలో నెలకొంది అంటే అక్కడ హాస్టల్ నిర్వహణ ఏ విధంగా ఉందో తెలుస్తోంది. దీనిపై దృష్టి సారించాల్సిన అధికారులు తూతూ మంత్రంగా విచారణ నిర్వహించి అక్కడ పని చేసే వర్కర్లపై చర్యలు తీసుకున్నామని, చెప్పి విషయాన్ని సద్దుమణిగేలా చేసి చేతులు దులుపుకున్నారు. హాస్టల్ నిర్వహణపై నిత్యం పర్యవేక్షణ చేయాల్సిన వార్డెన్‌కు



మాత్రం ఎటువంటి సంబంధం లేదని చెప్పడం గమనార్హం. ఈ విషయంపై విచారణ నిర్వహించేందుకు ఆదివారం హాస్టల్‌కు చేరుకున్న ఏఎస్ సిడిఓ, ఎస్‌సిడిడి విద్యార్థుల తల్లిదండ్రులకు సర్ది చెప్పేందుకు ప్రయత్నం చేశారు. ఒకవేళ రాత్రిపూట విద్యార్థులు భయపడి ఎటైనా పారిపోయినా, దొంగతనం నేపం మోపడంతో భయపడిన చిన్నారులు ఏదైనా అఘాయిత్యానికి పాల్పడినా దీనికి బాధ్యులు ఎవరో మాత్రం స్పష్టంగా చెప్పకపోవడం గమనార్హం. హాస్టల్ పరిపాలన మొత్తం చూసుకోవాల్సిన అధికారి మాత్రం తనకేమీ పట్టనట్లు వ్యవహరించటంపై పలు అనుమానాలు వస్తున్నాయి. హాస్టల్లో వర్కర్లు విద్యార్థులపై దాడులు చేస్తుంటే వార్డెన్ పర్యవేక్షణ పై జిల్లా అధికారి ఎందుకు దృష్టి సారించడం లేదో అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎస్‌సిడిడి కష్టాల సత్యనారాయణ ఈ విషయంపై ఏమన్నారంటే.. వార్డెన్ వసతి గృహ నిర్వహణ బాధ్యతలు చేపట్టి కొంతకాలమే అవుతుంది. ఇప్పుడే ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకొనే అవకాశం లేదు. ఔట్సోర్సింగ్ వర్కర్ ను ఉద్యోగం నుండి రిమూవ్ చేసామని, మరో వర్కర్ సస్పెన్షన్ కోసం జిల్లా కలెక్టర్‌కు ఫైల్ పెట్టామన్నారు. మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంటే అధికారుల ఉద్దేశం మరలా మరలా ఇలాంటి ఘటనలు జరగాలని కోరుకుంటున్నట్లు, అలా మరోసారి జరిగితేనే చర్యలు తీసుకుంటామని అర్థం వచ్చేలా చెప్పడం గమనించాల్సిన విషయం. వసతి గృహంలో జరిగిన సంఘటనకు వార్డెన్‌కు బాధ్యత లేదు అనడం గమనార్హం.

తలసేమియా పిల్లల కోసం రక్తదాన శిబిరం

నవతెలంగాణ-వైరాటౌన్



మార్పు స్వచ్ఛంద సంస్థ, వైరా ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం ఆదివారం వైరా మండలం దాచాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. దాచాపురం గ్రామంలోని 20 మంది యువకులు స్వచ్ఛందంగా తరలి వచ్చి రక్త దానం చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రక్తం లభించక తలసేమియా పిల్లలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలు పోతాయని, రక్త దానం ప్రాణ దానంతో సమానమని, ప్రజలు విరివిగా రక్తం దానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని కోరారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి బాలకోటారెడ్డి, వేల్పుల జయరాజు, మడుపల్లి వెంకట్, మడుపల్లి వేణు, మాగంటి సునీల్, శీలం చిన్నూరెడ్డి, గరిడేపల్లి సతీష్, తిరుమలరావు, అనూష, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్యకు సీపీఐ(ఎం) ఆర్థిక సాయం

నవతెలంగాణ-ముదిగొండ



మండలపరిధిలో వెంకటాపురం గ్రామానికి చెందిన దేవపొంగు వెంకయ్య పక్షవాతంతో అనారోగ్యానికి గురయ్యాడు. సిపిఐ(ఎం) గ్రామ శాఖ సభ్యులు ఆదివారం వెంకయ్య నివాసాన్ని సందర్శించి పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం వెంకయ్య సతీమణికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కటారి హుస్సేన్, గ్రామ మాజి సర్పంచ్ బంక వెంకటేశ్వర్లు, నాయకులు కందుల భాస్కరరావు, నెమిలి సైదులు, దర్గయ్య, శాఖ సభ్యులు పాల్గొన్నారు.

పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరికలు

వతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండలం పంతుల్‌నాయక్‌తండాకు చెందిన పలు కుటుంబాలకు ఆదివారం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్‌లో చేరిన వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ గెలుపు బాధ్యతను భుజాలపై వేసుకోవాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ శ్రీను, సపావట్ నాగులు, బండారు నాగేశ్వరరావు, తేజావత్ రంగ్యా, ఎస్‌కె.సైదులు తదితరులు పాల్గొన్నారు.

పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కారేపల్లి

పురుగుమందు త్రాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన కారేపల్లి మండలం బోటితండా ఆదివారం చోటుచేసుకుంది. కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బోటితండాకు చెందిన గుగులోత్ సైదులు(27) అవివాహితుడు. అతని మనసిక్స్థితి సరిగా ఉండటం లేదు. దీంతో జీవితంపై విరక్తి చెంది శనివారం పురుగుమందు త్రాగి రోడ్డుపై పడి ఉన్నాడు. స్పృహ లేకుండా రోడ్డుపై పడి ఉన్న సైదులును చూచిన గ్రామస్తులు కుటుంబ సభ్యులకు కబురు చేయటంతో వారు ఖమ్మం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతి కుటుంబ సభ్యులు పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు ద్విచక్ర వాహనలు ఢీ

ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-బోనకల్

మండల పరిధిలోని రావినూతల గ్రామ సమీపంలో ఆదివారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా వత్సవాయికు చెందిన మహంకాళి రామారావు తన మోటార్ సైకిల్ పై కొత్తగూడెం వెళ్తున్నాడు. అయితే అదే సమయంలో నారాయణపురం గ్రామానికి చెందిన నర్సింశెట్టి నరేష్, కొత్త బ్రహ్మారావు ద్విచక్ర వాహనంపై బోనకల్ నుంచి నారాయణపురం వెళు తున్నారు. రావినూతల గ్రామ సమీపంలో రెండు వాహనాలు బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మహంకాళి రామారావు కుడికాలు విరిగగా, నర్సింశెట్టి నరేష్ కంటికి తీవ్రగాయమైంది. కొత్త బ్రహ్మారావుకు తలకు గాయమైంది. స్థానికులు 108 కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది కోట భానుసహాన్, కంచపోగు ఆదాము బాధితులకు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

భట్టిని ఓడించి హైదరాబాద్‌కి పరిమితం చేద్దాం

- నా గెలుపే ప్రజల గెలుపు
- బీఆర్ఎస్ మధిర అభ్యర్థి లింగాల కమల్‌రాజు

నవతెలంగాణ-ఎర్రుపాలెం



21న మధిరలో జరిగే కెసిఆర్ సభను జయప్రదం చేయాలి

గత మూడు పర్యాయాలు మధిర నియోజక వర్గ ప్రజలు శాసనసభ సభ్యులుగా గెలిపిస్తే మధిర ప్రజల అవసరాలు పట్టించు కోకుండా హైదరాబాదు రాజకీయాలకే పరిమితమైన భట్టిని ఈ ఎన్నికలలో ఓడించి హైదరాబాద్‌కే పరిమితం చేద్దామని బీఆర్ఎస్ మధిర అభ్యర్థి లింగాల కమల్ రాజు విమర్శించారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని పెద్దగోపవరం, కొత్త పాలెం, రామాపురం, రేమిడిచర్ల, జమలాపురం, కండ్రిక, బంజర, వెంకటాపురం, నరసింహపురం గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ మూడుసార్లుగా గెలిచి న భట్టి నియోజక వర్గానికి దూరంగా ఉంటూ మండల ప్రజలకు ఉపయోగపడిందేమీ లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలకు ప్రజలు దూరమవుతారని తెలిపారు. ప్రజల గెలుపే నా గెలుపని రాష్ట్రంలో 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చిన తమ పార్టీనని, బిఆర్ఎస్ పార్టీ రైతుల పార్టీ అని ఆయన అన్నారు.

ఈ నెల 21న మధిరలో జరిగే కెసిఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మధిర బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజు అన్నారు. ఈ సభకు నియోజక వర్గంలో ఉన్న కేసీఆర్ అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగా ణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చావా రామకృష్ణ, ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పిటిసి శీలం కవిత, ఎర్రుపాలెం సొసైటీ చైర్మన్ మూల్పూరి శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి అంకశాల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు పంబి సాంబశివరావు, ప్రజా ప్రతినిధులు, మధిర, ఎర్రుపాలెం బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దళితులను వంచించిన బీఆర్ఎస్‌ని ఓడించండి

- టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పేర్ల మధు మాదిగ

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

తెలంగాణ రాష్ట్రంలో దళితులను మోసంచేసి వంచించిన బీఆర్ఎస్‌ను ఓడించాలని తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పేర్ల మధు మాదిగ పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్ల మధు మాదిగ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం రాష్ట్రంలో అత్యంత మోసపోయి వంచించబడిన వారు దళితులేనన్నారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని మోసంచేసి, ఇంకా దళితులకు మూడెకరాలు, దళితబంధు అంటూ ఉద్దెర హామీలు ఇచ్చి మోసం చేస్తున్న బిఆర్ఎస్‌ను నమ్మి ఇంకా మోసపోవద్దని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీని దళితులు ఓడించాలన్నారు. ఎస్సీ వర్గీకరణకు నేనే నాయకత్వం వహిస్తానని చెప్పి దాని ఊసే ఎత్తలేదని మాదిగలు, ఉప కులాలు బిఆర్ఎస్‌కు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణకు అధికారంలో ఉన్న బిజెపి ఆర్డినెన్స్ తేవాలని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఖర్గే అనడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడను ఓడించి, అనుభవజ్ఞుడు అవినీతిలేని నాయకుడు ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావును గెలిపించాలని దళితులకు పేర్ల మధు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు తోటపల్లి మురళీకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల శ్యామ్, జిల్లా నాయకులు గుండ్ల రవికుమార్, నాయకులు హెచ్ వెంకటేశ్వర్లు, ఏంపల్లి కృష్ణ, భద్రయ్య, కృష్ణ, వెంకన్న, వల్లపుదాసు నర్సి, తదితరులు పాల్గొన్నారు.

లింగాల కమల్ రాజును అత్యధిక మెజారిటీతో గెలిపించండి

21న కేసీఆర్ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మధిర

బీఆర్ఎస్ పార్టీ శాసన సభ అభ్యర్థి లింగాల కమల్ రాజు గెలుపును అకాంక్షిస్తూ, ఈనెల 21న జరగబోయే సీఎం కేసిఆర్ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం మధిర మండలం ఖాజీపురం గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రతీ ఇంటికీ వెళ్ళి కేసీఆర్ రాష్ట్రంలో అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ షేక్ అజీమ్, గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ అక్మల్, ప్రధాన కార్యదర్శి అంజాత్ ఖాన్, యూత్ నాయకులు సుభానీ, పాషా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-తల్లాడ

సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి బీరెల్లి లాజరు కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తల్లాడ మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపందా కమిటీ ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆదివారం ఆవిష్కరించారు. కల్లూరు డివిజన్ కార్యదర్శి ఏ.వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈనెల 30న నిర్వహించే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి, టిఆర్ఎస్, ఎమ్ఐ ఎం, పార్టీలను ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే సి పి ఐఎంఎల్ ప్రజాపందా, అభ్యర్థి బీరెల్లి లాజర్ కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు షేక్ లాల్మియా, తల్లాడ మండల కార్యదర్శి కొండ వెంకటేశ్వర్లు, సాయి, డి.శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, పుల్లమ్మ, జానీ, లక్ష్మణ్, గురవయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వనభోజనల్లో పాల్గొన్న లింగాల కమల్ రాజు

నవతెలంగాణ-మధిర

మధిర మండలంలోని ఆతుకూరు గ్రామంలో అబ్బూరి వారి మామిడి తోటలో ఆదివారం నిర్వహించిన వన సమారాధన మహోత్సవాలకు బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజును వారు శాలువతో సన్మానించారు. ఆర్యవైశ్య, పద్మశాలీల వన మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనమా. కిరణ్, కనుమూరీరి వెంకటేశ్వరరావు, చారి గుండ్ల నరసింహారావు,రాంబాబు, నారాయణరావు , రాము తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

ఖమ్మం : నగరంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (సంజీవరెడ్డి భవనం)లో ఆదివారం దివంగత మాజీ ప్రధాని, ఉక్కు మహిళా ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత నగర కాంగ్రెస్ అధ్యక్షులు, పీసీసీ ఖమ్మం నియోజకవర్గ సభ్యులు మహమ్మద్ జావేద్, జిల్లా ఐఎన్టీయుసీ అధ్యక్షులు కొత్తా సీతారాములు, ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజా హుస్సేన్, కార్పొరేటర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బోడెపుడి వారసుడిగా వచ్చాను

- ఎమ్మెల్యేగా నన్ను దీవించండి
- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్
- సెక్యూరిటీ సిబ్బందిని తిరస్కరించిన 'పాలడుగు'

నవతెలంగాణ-మధిర

సీపీఐ(ఎం) నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్‌కు రాష్ట్ర ప్రభుత్వం తన కోసం కేటాయించిన సెక్యూరిటీ సిబ్బందిని తిరస్కరించారు. తన సెక్యూరిటీ కోసం వచ్చిన సిబ్బందిని తనకు అవసరం లేదని వెనక్కి వెంటనే పంపించిన సంఘటన సంచలనంగా మారింది. ప్రజా ఉద్యమకారులకు ప్రజలే రక్షకులుగా ఉంటారని మాకు సెక్యూరిటీ గార్డులు, తుపాకుల పర్యవేక్షణ అవసరం లేదన్నారు. నిత్యం స్వార్థ రాజకీయాలతో, అవినీతి రాజకీయాలతో ప్రజల మధ్య చిచ్చులు పెట్టే వాళ్ళకి భయం ఉంటుందని అట్లాంటి వాళ్లకి సెక్యూరిటీ సెక్యూరిటీ గార్డులు అవసరమని, తనకు అవసరం లేదన్నారు. మధిర మండలం రాయపట్నం గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఈ ఈ విషయం వెల్లడించారు. ప్రజల కోసం పనిచేసే వారికి ప్రజలే రక్షణ ఎందుకన్నారు.

ప్రజలు పాలడుగు భాస్కర్ అంటే



అమరజీవి బోడెపుడి వెంకటేశ్వరరావు వారసుడుగా, పేద ప్రజలు, రైతులు, కూలీలు తమ శ్రేయోభిలాషిగా గుర్తిస్తున్నారని ప్రేమతో దీవిస్తున్నారని అన్నారు. మధిర నియోజకవర్గంలో తమతో పాటు పోటీలో ఉన్న నాయకులు పదవుల కోసం డబ్బు కోసం రాజకీయాలు చేస్తున్నారు తప్ప ప్రజల కోసం పని చేయడం లేదని, మధిర మండలంలో అనేక గ్రామాలకు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, అంతర్గత రోడ్లు లేవని, రైతు రుణమాఫీ కాలేదని, పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు రాలేదని, దళితులకు మూడెకరాల భూమి రాలేదని, మండలంలో రోడ్లు గుంతల మయం అయ్యాయని వాటిని రిపేర్ చేయించే తీరిక కూడా 15 సంవత్సరాల నుండి ఎమ్మెల్యేగా ఉన్న బట్టి విక్రమార్క చేతకాలేదా? లేదా చేయించే తీరిక లేదా అని సూటిగా ప్రశ్నించారు. లింగాల కమల రాజుకు జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉండి పది సంవత్సరాల నుండి అధికార పార్టీ నాయకుడిగా కొనసాగుతూ సమస్యలపై మాట్లాడే తీరిక లేదన్నారు.

కమల రాజు జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఏమి సాధించారో ఎమ్మెల్యే గా గెలిస్తే ఏం సాధిస్తారో ప్రజలు ఆలోచించాలని, మార్పు రావాలంటే సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి సిపిఎం పార్టీ శాసనసభ్యులను అసెంబ్లీకి పంపిస్తే కచ్చితంగా ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తామని పోరాడుతామని మధిర నియోజకవర్గాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని పాలడుగు భాస్కర్ అన్నారు. సీపీఐ(ఎం) జిల్లా నాయకులు శీలం నరసింహారావు, పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు, మండల నాయకులు మద్దాల ప్రభాకర్, వడ్రానపు మధు, చేగొండి వెంకాయమ్మ, వీరయ్య, గరపాకుల గోపి రామారావు, పార్టీ సభ్యులు సానుభూతిపరులు రాయపట్నం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎవరివల్ల అభివృద్ధి జరుగుతుందో ప్రజలు ఆలోచన చేయాలి

- సత్తుపల్లిని జిల్లా చేయడం నా కర్తవ్యం
- సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య

నవతెలంగాణ-సత్తుపల్లి



ఎవరి ద్వారా సత్తుపల్లి అభివృద్ధి చెందుతుందనే విషయాన్ని విజ్ఞతగల సత్తుపల్లి ప్రజలు ఆలోచన చేయాలని, అభివృద్ధి ఇంతటితో ఆగిపోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య స్పష్టం చేశారు. పట్టణంలో ఆదివారం జరిగిన సమావేశంలో ప్రజలతో సండ్ర మాట్లాడారు. సత్తుపల్లిని జిల్లాగా చేయడమే ప్రస్తుతం నాముందున్న కర్తవ్యమన్నారు. టూరిజం స్పాట్‌గా పట్టణ శివారులోని వేశ్యకాంతల చెరువు కరకట్ట పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. నిరుద్యోగుల ఉపాధికోసం సత్తుపల్లిలో ఐటీ టవర్ ఏర్పాటుకు ఇప్పటికే కేటీఆర్‌తో మాట్లాడటం జరిగిందన్నారు. కళారూపాల ప్రదర్శనలకు, ఫంక్షన్‌లకు పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఊరిచివరన వెంగళరావునగర్ వద్ద అంబేద్కర్ పేరున ఆడిటోరియం నిర్మాణం త్వరలో మొదలవుతుందని తెలిపారు. రూ. 2కోట్లతో షాదీఖానా నిర్మాణం చేస్తున్నట్టు చెప్పారు. పలు సామాజిక వర్గాల ప్రజల సౌకర్యార్థం కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు 80శాతం వరకు పూర్తయ్యాయయని పేర్కొన్నారు. ఆటో కార్మికుల కోసం త్వరలో ఆటోనగర్ ఏర్పాటవుతుందన్నారు. రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధిరెడ్డి సహకారంతో అధునాతన సౌకర్యాలతో డిజిటల్ లైబ్రరీ నిర్మాణం జరిగి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందన్నారు. సత్తుపల్లి ప్రజల కష్టాలు, సమస్యలు తెలిసిన వ్యక్తినన్నారు. ఇక్కడి సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. సోషల్ మీడియా వేదికగా కొందరు స్థానికత అంటూ, పలానా ఆయన గెలుస్తున్నాడంటూ బెట్టింగులతో కుటుంబాలను ఆర్పేందుకు పక్కదారి పట్టిస్తున్నారన్నారు. ఎవరి మాటలు విని మోసపోవద్దన్నారు. అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించేందుకు ఈవీఎంపై సీరియల్ నెంబరు 5పై ఉన్న కారు గుర్తుపై బటన్ నొక్కాలని సండ్ర కోరారు. దీనినిపై ఓటర్లకు అవగాహన కల్పించాలని సండ్ర గులాబీ శ్రేణులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మెన్ కూసంపూడి మహేశ్, ఆత్మ చైర్మెన్ వనమా శ్రీనివాసుదేవరావు, నాయకులు ఎస్కే రఫీ, అంకమరాజు, బాలాజీరెడ్డి పాల్గొన్నారు.

నిరంకుశ పాలనకు ఇందిరమ్మ రాజ్యంకు జరుగుతున్న యుద్ధం

- బీఆర్ఎస్‌కు బీజేపీకి ఉన్న లాలూచి ఏంటి..
- ఎన్నికల ప్రచారంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-కూసుమంచి



ఈ ఎన్నికలు నిరంకుశ పాలనకు, ఇందిరమ్మ రాజ్యంకు జరుగుతున్న యుద్ధమని కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నాయకన్ గూడెం, రాజుపేట, రాజుపేట బజార్, తాళ్లగడ్డ తండా, ఈశ్వరామాదారం, మద్దివారిగూడెం, మందడి నరసయ్య గూడెం, మంగలి తండా, బికారి తండా, భగత్ వీడు, సోమ్లా తండా, సీతల తండా, పాలేరు, భోజ్యా తండా, నాన్ తండా గ్రామాల్లో పొంగులేటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెచ్చుకున్న రాష్టంలో బోగాన్ని అనుభవిస్తుంది కెసిఆర్ కుటుంబమని, రాష్టాన్ని ప్రజల సొమ్ముని దోచుకొమని ఇవ్వలేదు కేసీఆర్‌కి అన్నారు. మీరందరు బచ్చాగాళ్ళు కాంగ్రెస్ పార్టీ వచ్చి 150 సంవత్సరాలు అవన్నీ మర్చిపోయి కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి మీది కాదని విమర్శించారు. కట్టక కట్టక ఒక ప్రాజెక్ట్ కడితే ఒకటి క్రుంగిపోయింది, మరొకటి నేర్రెలు ఇచ్చింది, ఎందుకు కెసిఆర్‌ను కేంద్రం అరెస్ట్ చేయలేదు, బీఆర్ఎస్ కు బీజేపీకి ఉన్న లాలూచి ఏంటి లక్ష కోట్లల్లో మీకు వాటా ఇచ్చారా? అని ప్రశ్నించారు. మన కష్టాలు తీరాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని, ఇందిరమ్మ రాజ్యం వచ్చిన వెంటనే నియోజకవర్గంలో యాదవ సోదరులు అప్పులు తెచ్చి డీడీలు కట్టిన యాదవులకు ఇంతవరకు గొర్రెలు పంపిణీ చేయలేదని, 43వేల రూపాయల డీడీలు రెండు సంవత్సరాల క్రితం కట్టి మోసపోయిన నా యాదవ సోదరులందరికీ మొదటిపనిగా వీళ్ళ ముక్కు పిండి, కట్టిన డబ్బులకు గొర్రెలు అందజేయడం జరుగుతుందని మీ శీనన్నగా భరోసా ఇస్తున్నానని పేర్కొన్నారు. ఈ నెల 30 జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మీ శ్రీనన్న గుర్తు హస్తం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ఆయన వెంట పీసీసీ నాయకులు రాయల నాగేశ్వరరావు, జిల్లా నాయకురాలు స్వర్ణ కుమారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, సీపీఐ నాయకులు మల్లేష్ కూసుమంచి ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, ఈశ్వరమాదారం సర్పంచ్ ఎర్రబోలు సూర్యానారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బజ్జూరి వెంకట్ రెడ్డి, మంకేనా వాసు, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, నాగిరెడ్డి రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపుకై ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం



ఇల్లందు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం మండలంలోని జగ్గుతండ పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీ, సంత బజారు, సినిమా హాల్ బజారు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండా రాజన్న, పార్టీ మండల కార్యదర్శి నంబూరి మధు, రైతు సంఘం మండల కార్యదర్శి తిరుపతి రావు, సిఐటియు నాయకులు వెన్ను మోహన్, గుర్రం రామయ్య కెవిపిఎస్ మండల కార్యదర్శి నిడికొండ చంటి, పార్టీ కార్యకర్తలు చిన్న మారయ్య, జుజ్జూరి శ్రీను, శ్యాంసుందర్, నిడికొండ వెంకటేశ్వరరావు, బొబ్బిలి, గంజాయి గోపయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతులను చట్టసభలకు పంపించండి

- సీపీఐ(ఎం) సత్తుపల్లి అభ్యర్థి మాచర్ల భారతి
- సత్తుపల్లిలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-సత్తుపల్లి

ప్రజా సమస్యలపై నిత్యం పోరాటాలు సాగిస్తూ ప్రశ్నించే గొంతుకలైన కమ్యూనిస్టులను ప్రజలు ఆదరించి చట్టసభలకు పంపాలని సీపీఐ(ఎం) సత్తుపల్లి అభ్యర్థి మాచర్ల భారతి ప్రజలను కోరారు. ఆదివారం సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత కాలంలో చట్టసభల్లో ప్రజల సమస్యల పట్ల ప్రశ్నించే గొంతుకలు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బూర్జువా పార్టీలు ఆర్థిక, అంగబలంతో కమ్యూనిస్టులను చట్టసభల్లోకి రాకుండా అడ్డుకొని నిరంకుశంగా పాలన సాగిస్తున్నారన్నారు. చట్టసభల్లో ప్రజల సమస్యల పరిష్కారంపై గొంతు విప్పేవారే కరువయ్యారన్నారు. పాలకులు ప్రజా వ్యతిరేక చట్టాలు తీసుకొస్తున్నా అడిగే నాధుడే లేకుండా పోవడంతో వారి నియంత పాలన విజృంభించిందని ఆందోళన వ్యక్తం చేశారు. పరిస్థితులు ఇలాగే ఉంటే సామాన్య ప్రజల స్థితిగతులు దిగజారే ప్రమాదం పొంచి ఉందన్నారు. పాలకుల నిరంకుశ పాలన, విధానాలను అడ్డుకోవడానికి



చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం తప్పని సరిగా ఉండి తీరాలన్నారు. చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యాన్ని గణనీయంగా పెంచాల్సిన బాధ్యత ఇక ప్రజలదేనన్నారు. లేకుంటే గతంలో అనుభవించిన చీకటి రోజులు రాకమానవని భారతి హెచ్చరించారు. సత్తుపల్లి అసెంబ్లీ స్థానం నుంచి పోటీచేస్తున్న నా ఎన్నికల గుర్తు సుత్తీ కొడవలి నక్షత్రం ఓటువేసి అఖండ మెజారిటీతో చట్టసభకు పంపంచాలని భారతి ఓటర్లను అభ్యర్థించారు. నోట్‌కు ఓటు వేయడం ద్వారా మన పరిస్థితులు మరింతంగా దిగజారుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాస్, జిల్లా నాయకులు మాచర్ల గోపాల్ పాల్గొన్నారు.

పతనావస్థలో ప్రజాస్వామ్యం

- ప్రొఫెసర్ హరగోపాల్

నవతెలంగాణ-ఖమ్మం



నీళ్లు, నిధులు, నియామకాలు ప్రాతిపదికన పోరాడి సాధించుకున్న తెలంగాణ నిరుద్యోగులు ఆత్మహత్యలకు నిలయమైందని, పతనావస్థలో ప్రజాస్వామ్యం ఉందని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ఆదివారం ఖమ్మంలోని ఖమ్మం తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఓయాసిస్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు మన కర్తవ్యాలు అనే అంశం పై సదస్సు దేవిరెడ్డి విజయ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు ప్రాతిపదికన పోరాడి సాధించుకున్న తెలంగాణ నిరుద్యోగులు ఆత్మహత్యలకు నిలయమైందని, దశాబ్ద కాలంలో ఒక సరైనటువంటి నోటిఫికేషన్ ప్రభుత్వం ఇవ్వలేకపోయిందని, దేశంలో, రాష్ట్రంలో ఫాసిస్టు పరిపాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థ అపహాస్యంకు గురి అవుతోందన్నారు. తెలంగాణలో పౌర ప్రజాస్వామిక వ్యవస్థలు ధ్వంసం అయ్యాయి.. అంటూ గడిచిన పదేళ్లలో విద్యా సంస్థలు నిర్వీర్యం అయ్యాయని, కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన కేజీ టూ పీజీ విద్య అమలుకు నోచుకోలేదని తెలిపారు. సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది నిరూప్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ధరణి పేరుతో లాండ్ మాఫియా రీతిలో పాలన సాగుతోందన్నారు. సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి మాట్లాడుతూఉద్యమకారుల మీద కేసులు పాలకులకు సూట్ కేసులు వచ్చాయని, భూ కబ్జాలు సెటిల్మెంట్‌లు ఒకప్పుడు నయీమ్ చేస్తే ఆ వారసత్వాన్ని ఈ పాలకులు కొనసాగిస్తున్నారన్నారు. ఈ సదస్సులో కొండల్‌రెడ్డి, కరుణాకర్ దేశాయి, రవిచంద్ర, డాక్టర్ వనమాల, సిసిఎ నాయకులు ఐవి రమణారావు, కాకి భాస్కర్, డాక్టర్ కృష్ణారావు, గుంతేటి వీరభద్రం, న్యూ డెమోక్రసీ నాయకులు రాజేంద్రప్రసాద్, గిరి టిపిజెఎసి నాయకులు విశ్వ, నరేందర్, రమేష్, శ్రీను, పేల్లూరి విజయకుమార్, పూర్ణ చందర్, తదితరులు పాల్గొన్నారు.





ఢిల్లీ చేతిలో అధికారం పెడితే స్కాంలే

అసంతృప్తులు పక్కన పెట్టి గెలిపించండి

- ఇల్లందు రోడ్ షోలో పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-ఇల్లందు

బీఆర్ఎస్ పార్టీలో చిన్నచిన్న మనస్పర్థలు, పంచాయతీలు సహజమే. నియోజకవర్గంలో అసంతృప్తులు ఉన్నట్లు తెలిసింది. ఒక కుటుంబంలోనే గొడవలు ఉంటే అంత పెద్ద పార్టీలో అసంతృప్తులు ఉంటాయి. వాటన్నింటిని పక్కకు పెట్టండి. ఒకాయన నాతో అన్నారు. ఇల్లందు ప్రజలు అలుగుతారని అలుగుడలుగుడే గుద్దుడు గుద్దుడే కారు గుర్తుకు ఓటేయండి ఆడబిడ్డ హరిప్రియను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పట్టణంలో ఆదివారం రోడ్‌షో నిర్వహించారు. 24 ఏరియాలో హెలికాప్టర్ దిగిన కేటీఆర్ ఎన్నికల ప్రచార వాహనంలో రోడ్ షో నిర్వహించారు. 24 ఏరియా, గోవింద్ సెంటర్, కొత్త, పాత బస్టాండ్ మీదుగా జగదాంబసెంటర్‌కు చేరుకున్నారు. అనంతరం జరిగిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. ఢిల్లి చేతిలో అధికారం పెడితే స్కాంలే. రాష్ట్రంలో ఏం మిగలదన్నారు. 11 టర్ములు అధికారం ఇస్తే కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సింగరేణిని ప్రయివేటీకరణ చేస్తే అడ్డుకోలేదన్నారు. బయ్యారం ఉక్కు ప్యాక్టరీ ఎందుకు పెట్టలేదని పార్లమెంటులో ఉన్న కాంగ్రెస్ అధినేత రాహుల్, ఎంపీలు అడగలేదన్నారు.

రూ.3వేల కోట్లతో సీతారామ ప్రాజెక్టు హరిప్రియను గెలిపిస్తే 15 రోజుల్లో బోడు, కొమరారం కొత్త మండలం చేస్తాం

నియోజకవర్గంలో అసైండ్ భూములున్నవారికి యాజమాన్య హక్కులు కల్పిస్తామన్నారు. రూ.3వేల కోట్లతో సీతారామ ప్రాజెక్టు నిర్మించి గోదావరి జలాతలో తడుపుతామన్నారు. అసైడ్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పిస్తామన్నారు. హరిప్రియను గెలిపిస్తే ప్రజలు కోరిట్లుగా 15 రోజుల్లో బోడు, కొమరారం కొత్త మండలాలలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రోడ్ షోలో మహబూబాబాద్ ఎంపీ కవిత, బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిని హరిప్రియ, గ్రంధాలయా సంస్థ చైర్మెన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మడత వెంకట గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా అదనపు సంక్షేమ పథకాలు ఇస్తాం : కేటీఆర్

అశ్వారావుపేట : బీఆర్ఎస్ జనాన్ని నమ్ముకుంటే కాంగ్రెస్ ధనాన్ని నమ్ముకుందని, దానితో ఓట్లు కొనడానికి ఆ నాయకులు చూస్తున్నారని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆదివారం అశ్వారావుపేటలో ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఎక్కడ లేని విధంగా నియోజకవర్గంలో 20 వేల ఎకరాల పోడు భూములకు పట్టాలిచ్చామని, రూ.80 కోట్లతో సీసీ రహ దారులు రూ.100కోట్లతో బీటీ రహదారులు మంజూరి చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఉప్పల వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అటవీ హక్కులు చట్టం కోసం
పోరాడింది కమ్యూనిస్టులే



- ఓటు అడిగే హక్కు అభ్యర్థి అర్జున్ రావుకు మాత్రమే ఉంది
- మాజీ ఎంపీ మీడియం బాబురావు

నవతెలంగాణ-అశ్వారావుపేట

పోడుకు పట్టాలు ఇచ్చామని చెప్తున్న కేసీఆర్‌కు ఆ పట్టాలు రావడానికి కారణం అయిన అటవీ హక్కులు చట్టం రావడానికి పోరాటం చేసింది కమ్యూనిస్టు లే నని, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఈ నియోజక వర్గం ప్రజలకు ఏమి చేసారో చెప్పి ఓట్లు అడగాలని, ఇక్కడ ప్రజానీకాన్ని ఓటు అడిగే హక్కు ప్రజా సంఘాలు బలపరిచిన సీపీఐ(ఎం) అభ్యర్థి అర్జున్ రావు పిట్టలకు మాత్రమే ఉందని భద్రాచలం పార్లమెంట్ పూర్వ సభ్యులు మిడియం బాబురావు అన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి అర్జున్ రావు పిట్టల విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం మండల పరిధిలోని కుడుములు పాడు, నందిపాడు, గుంటిమడుగుల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. కమ్యూనిస్టులు శాసన సభల్లో లేకపోవడంతో ప్రజా సమస్యల పై మాట్లాడే నాధుడే లేడని, ఆ సమావేశాలు కూడా తూతూ మంత్రంగా జరుగుతున్నాయని, భద్రాచలం ఎంపీగా నేను, ఎమ్మెల్యేగా కుంజా బొజ్జి, సున్నం రాజయ్యలం కార్మికులు, రైతులు పోడు సాగుదారుల, ప్రజలందరి సమస్యల కోసం మాట్లాడే వాళ్ళం అని అందుకని కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపిస్తే తన నియోజకవర్గంమే కాక రాష్ట్రంలోని ప్రజలందరి సమస్యలను అసెంబ్లీలో మాట్లాడడానికి అవకాశం



ఉంటుందన్నారు. ప్రజా సమస్యల కోసం ప్రశ్నించే గొంతులను అసెంబ్లీకి పంపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు. కొత్తగా తీసుకొచ్చిన అటవీ సంరక్షణ చట్టం ద్వారా గిరిజనులను అడవికి దూరం చేసే కుట్రలు బీజేపీ సాగిస్తోందని, దీనికి వ్యతిరేకంగా ఈ దేశంలో మాట్లాడిన ఏకైక పార్టీ సీపీఐ(ఎం) మాత్రమే నని గుర్తు చేసారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం సైతం హరిత హారం పేరుతో అడవిని నమ్ముకున్న గిరిజనులను దూరం చేయాలని చూస్తే దానికి వ్యతిరేకంగా పోరాడి జైల్లోకి వెళ్లి గిరిజనులకు అండగా సీపీఐ(ఎం) ఉందని, ఆ భూములను కాపాడటమే కాక వాటికి హక్కు పత్రాలను సాధించడంలో కూడా పార్టీ కీలకపాత్ర పోషించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బి.చిరంజీవి నాయుడు, నాయకులు బుర్ర వీరభద్రం, డి.వీరన్న, నందిపాడు సర్పంచ్ సీనియర్ నాయకులు వీరస్వామి, ప్రసాద్, గోవిందరావు, వీరభద్రం, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీకే మద్దతు

- కనకయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం
- టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ

నవతెలంగాణ-ఇల్లందు

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపు కోసం టీడీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు కసిగా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఇల్లందులో పార్టీ అత్యంత బలం ఉందని 2009లో టీడీపీ అభ్యర్థి ఊకే అబ్బయ్య విజయం సాధించారని ఆ తర్వాత 2014లో బానోతు హరిప్రియ తెలుగుదేశం పార్టీ టికెట్తో పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయారని అన్నారు. 2018లో హరిప్రియ నాయక్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయగా తెలుగుదేశం మద్దతుతో విజయం సాధించారని తెలిపారు. తర్వాత అభివృద్ధి పేరుతోటి హరిప్రియ నాయక్ పార్టీ మారారు. నియోజకవర్గానికి అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు.

కోరం కనకయ్య గెలుపే లక్ష్యంగా పని చేయాలి

బీఆర్ఎస్ పార్టీ నియంత పాలన అంతమొందించాలని కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేసి కోరం కనకయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల అధ్యక్షులు పులి సైదులు పిలుపునిచ్చారు. మండలంలోని చల్లసముద్రం క్యాంపు సెంటర్లో ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆదివారం పూలమాల వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని సర్పంచ్ తాటి చుక్కమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పచ్ కుర్ర అరుణ, తాటి బిక్షం ఎల్లంపల్లి బుచ్చయ్య, నాగులీమీరా, బాబు, ఎండీ సలీం, మండ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

తె'ఎ'ర వెనుక రాజకీయాలు...

- అధికార, ప్రతిపక్ష పార్టీలకు గ్రామాలలో చుక్కెదురు
- ప్రచారంలో దూసుకు పోతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి పుల్లయ్య

నవతెలంగాణ-దుమ్ముగూడెం

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న శాసన సభ ఎన్నికలకు ఇంకా పది రోజులు మాత్రమే సమయం ఉండడంతో ఆయా రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు డబ్బులు ఎర వేస్తూ తెర వెనుక రాజకీయాలు చేస్తున్నారు. ఇతర పార్టీల నాయకులను, కార్యకర్తలను ప్రలోభాలకు గురి చేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారనే ఆరోపణలు సైతం బలంగా విన్పిస్తున్నాయి. డివిజన్‌లోని ఇతర పార్టీలకు చెందిన ముఖ్య నేతలను సైతం బేరసారాలతో ఆయా పార్టీల ముఖ్య నేతలతో కండువాలు కప్పిస్తున్నారు. ఒక విదంగా చెప్పాలంటే రాజకీయ పార్టీలు ఎన్నికల్లో గెలుపు కోసం దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారనే విమర్శలు సైతం పెద్ద ఎత్తున విన్పిస్తున్నాయి.

ప్రచారంలో చుక్కెదురు : భద్రాచలం అసెంబ్లీ స్థానం నుండి అధికార బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెల్లం వెంకట్రావు గెలుపు కోసం అన్నీ తానై నడిపిస్తున్న ఎమ్మెల్సీ తాతా మధు తీరును ఆది నుండి జర్నలిస్టులు వ్యతిరేకిస్తున్నారు. దీంతో పాటు ఆదివారం భద్రాచలం పట్టణంలో నిర్వహించిన కేటీఆర్ రోడ్ షోకు భద్రాచలం పట్టణంలో ఉన్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు సమాచరం ఇవ్వకుండా ఖమ్మంలో గల మీడియా మిత్రులకు ప్రత్యేక ఆహ్వానం పంపడం పట్ల ఇక్కడ



ఉన్న జర్నలిస్టుల పుండు పై కారం చల్లినట్లు అయింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా పులిగుండాల గ్రామం వెళ్లిన సమయంలో అక్కడ గిరిజనులు తాతా మధు గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజన రైతాంగాన్ని ఏవిదంగా ఆదుకుందో చెప్పాలి అంటూ అక్కడి గిరిజనులతో పాటు సర్పంచ్ సోడి చలపతి గట్టిగా నిలదీయడంతో సుమారు రెండు గంటల పాటు వాదనలు జరిగాయి. ఎమ్మెల్సీ తాతా మధు తీరుతో తెల్లం గట్టెక్కెనా అనే అనుమానాలు సైతం ప్రజల నుండి వ్యక్తం అవుతున్నాయి.

పొదెం వీరయ్యది అదే దారి : గతంలో ఎమ్మెల్యేగా పని చేసి తిరిగి కాంగ్రెస్ పార్టీని నుండి అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్న పొదెం వీరయ్య తీరు పట్ల డివిజన్ ప్రజలు అసంతృప్తితోనే ఉన్నారు. ప్రచారానికి వెళ్లిన సమయంలో సీతారాంపురం గ్రామంలో ప్రజలు నిలదీయడంతో పాటు తూరుబాక గ్రామంలో దళిత బంధు పై నిలదీస్తే వెను తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి. 5 ఏళ్ల పాటు మేము కానరాలేదా మళ్లీ ఓట్ల కోసం వచ్చావా అంటూ ఆయా గ్రామాల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పలు చోట్ల ఎమ్మెల్యే పొదెం వీరయ్య తాను అధికారంలో లేక పోవడం వలన నియోజక వర్గ అభివృద్ధి కోసం నిధులు ఇవ్వ లేదని ఈ సారి ఓట్లు వేసి గెలిపిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తాను మంత్రిని అవుతానని నియోజవర్గాన్ని అభివృద్ధి చేస్తానంటూ ఓట్లను అభ్యర్థిస్తున్నాడు.



ప్రచారంలో దూసుకు పోతున్న కారం పుల్లయ్య

భద్రాచలం అసంబ్లీ స్థానం నుండి సీపీఐ(ఎం) పార్టీ నుండి పోటీ చేస్తున్న కారం పుల్లయ్య తనదైనశైలిలో ప్రచారంలో దూసుకు పోతున్నాడు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటున్న తనకు ఓటు వేసి గెలిపిస్తే నా ప్రాణం ఉన్నంత వరకు ప్రజా సేవకే అంకితం అయి పని చేస్తానని డివిజన్ వ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజల ఆదరాభామానాలను చూరగొంటున్నారు. పార్టీ శ్రేణులు సైతం నూతనుత్తేజంతో ఇంటింటికి తిరుగుతూ కర పత్రాలు పంచుతూ ఓటర్లను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలని కోరుతున్నారు. ప్రచారంలో పుల్లయ్యకు లభిస్తున్న ఆదారాభిమానాల పై గెలుపు అవకాశాలు మెండుగా కన్పిస్తున్నాయనే చెప్పవచ్చు.

ఎన్నికలు సమీపిస్తున్న వేళ...మారుతున్న ఓటరు నాడీ



- దమ్మున్నోడు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య
- పుల్లయ్య గెలుపు పై రాజకీయ విశ్లేషకుల తీవ్ర చర్చ



నవతెలంగాణ-దుమ్ముగూడెం

ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓటర్లలో అంతర్మథనం మొదలైంది...ఎన్నికలు వచ్చినప్పుడు...ఓట్లు కోసం వచ్చే నాయకుడు ఓటెయ్యాలా...నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసే నాయకుడికి ఓటెయ్యాలా అంటూ ఓటరు తన నాడీని పరీక్షించుకుంటున్నాడు. ఓట్ల కోసం రాజకీయ నాయకులు ఇచ్చే డుబ్బు, మద్యం, తాయిలాలకు అమ్ముడు పోయినంత కాలం మన బతుకులు మసకబారుతున్నాయే తప్ప వెలుగులు నిండే దారి కానరావడంలేదనే ఆలోచనలో నేడు ఓటరు ఆలోచిస్తున్నాడు. చట్ట సభలకు వెళ్లి ప్రభుత్వం మెడలు వచ్చి తమ సమస్య పరిష్కారం కోసం పని చేసే నాయకుడిని ఈ దఫా భద్రాచలం అసెంబ్లీ నుండి చట్ట సభలకు పంపి తమ సమస్యలను పరిష్కరంచే దిశగా ఓటరు నాడీ మారుతుందనే చెప్పవచ్చు.

భద్రాచలం శాసనసభా నియోజవర్గం అంటే కమ్మునిస్టులకు కంచుకోట అనే చెప్పవచ్చు. భద్రాచలం శాసనా సభా స్థానానికి ఇప్పటి వరకు పది సార్లు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తే ఎనిమిది సార్లు కమ్యూనిస్టు పార్టీకి చెందిన కుంజా బొజ్జి, ముర్ర ఎర్రయ్యరెడ్డి, సున్నం రాజయ్యలు గెలుపొందుతూ వచ్చారు. భద్రాచలం నియోజక వర్గం ఈనాడు ఇంత అభివృద్ధి చెందింది అంటే ఆనాడు సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలు అమరజీవులు కుంజా బొజ్జి, సున్నం రాజయ్యలు ప్రతిపక్ష హెూదాలో ప్రభుత్వాల మెడలు వంచి నా నియోజకవర్గం, నా ఎజన్సీ ప్రాంతానికి నిధులు ఇవ్వాలని కొట్లాడి అభివృద్ధి చేసిన ఘనత వారి హయాంలో జరిగింది. వాజేడు మండలంలో మోడికుంట, పాలెం వాగు ప్రాజెక్టు, వద్ది పేట చెక్ డ్యాం, తాలిపేరు చివరి భూములకు సాగునీరు, చింతూరు మండలంలోని సోకిలేరు ప్రాజెక్టు నిర్మాణాలు చేపట్టి సాగునీటి ఇబ్బందులు లేకుండా భద్రాచలం నియోజకవర్గ గిరిజన, గిరిజనేతరుల రైతులకు సాగు నీరు అందించిన ఘనత సీపీఐ(ఎం) కే దక్కుతుంది. దీంతో పాటు తాలిపేరు, చిన్నగుబ్బలమంగి, శబరినదుల పై బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టి మెరుగైన రహదారుల సౌకర్యాలు కల్పించడం జరిగింది. డివిజన్ వ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలు, మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాలలు, రహదారులు నిర్మించుకోవడం జరిగింది. డివిజనలోని ప్రతి మారుమూల పల్లెకు విద్యుత్ ఏర్పాటు చేశారు. భద్రాచలం పట్టణంలో మొదటి రెండవ వాటర్ ట్యాంకు నిర్మించి పట్టణప్రజలకు శుద్ధి జలాలు అందించారు. దీంతో పాటు 100 పడకులు ఉన్న ఏరియా వైద్యశాలను 250 పడకలకు పెంచడం, డిగ్రీ కళాశాల వంటివి ఆనాడు నిర్మించుకోవడం జరిగింది. దుమ్ముగూడెం మండలంలోని సున్నంబట్టి వద్ద ఎత్తిపోత పథకం నిర్మించాల ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్న సున్నం రాజయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రగళ్లపల్లి లిఫ్టు ఏర్పాటు చేయాలని ఆయన దృష్టికి తీసుకు వెళ్లి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. తెలంగాణ తొలి శాసనసభ సమావేశాలలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న అమరజీవి సున్నం రాజయ్య కోయ బాషలో ప్రగళ్లపల్లి లిఫ్టు కోసం లేవనెత్తగా అప్పటి భారీ నీటి పారుదల శాఖా మంత్రి హరీష్‌రావు సానుకూలంగా స్పందించి ప్రగళ్లపల్లి లిఫ్టు ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. భద్రాచలం నియోజకవర్గం అన్ని రంగాలలో సమగ్రాభివృద్ధి జరిగింది అంటే అది కమ్యూనిస్టులు ప్రాతినిద్యం వల్లనే ఘంటాపదంగా చెప్పవచ్చు.

దమ్మున్నోడు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య :

ఈ నెల 30వ తేదీన జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం శాసనసభా స్థానం నుండి సిపిఐ(ఎం) పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న కారం పుల్లయ్య దమ్మున్నోడు అనే చెప్పవచ్చు. అమరజీవులు కుంజా బొజ్జి, సున్నం రాజయ్యల రాజకీయ వారసుడిగా నిత్యం ప్రజా క్షేతంలో ఉంటూ ప్రజా సమస్యల పై ముందుండి పోరాటాలు నిర్వహిస్తున్నారు. పోలవరం ఎత్తు తగ్గించాలని భద్రాచలం పట్టణం ముంపుకు గురి అవుతుందని నిర్వహించిన పోలవరం వ్యతిరేక పోరాటంలో 17 సంవత్సరాల పాటు కోర్టుల చుట్టూ తిరిగిన చరిత్ర పుల్లయ్యకు ఉంది. పోడు భూములకు పట్టాలు, తునికాకు బోనస్, వసల గొత్తి కోయ గ్రామాల గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు వంటి పోరాటాలు నిర్వహించి అధికారులను నిలదీశారు. భద్రాచలం అసెంబ్లీ బరిలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు, బిజెపి అభ్యర్థి కుంజా దర్మాలకు దీటైన ఘాటైన నవయువకుడు కారం పుల్లయ్య మాత్రమేననే నమ్మకంతో ఓటర్లు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓట్లు వేసి నవయువకుడు కారం పుల్లయ్యను చట్ట సభలకు పంపితే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఓటర్లు ప్రగాఢంగా నమ్ముతున్నారు.



నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి ఏంటో చూపిస్తా

- ఎన్నికల ప్రచారంలో జలగం వెంకట్రావు

నవతెలంగాణ-పాల్వంచ

మళ్లీ మీ ఆశీస్సులతో నన్ను ఆశీర్వదిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తానని ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం వెంకట్రావు ప్రజలను కోరారు. పాల్వంచ మండల పరిధిలోని దంతలబోరా ఎస్సీ కాలనీ, బంగ్రడగొండ సంఘం, నారాయణరావుపేట ఎస్సీ కాలనీ, నారాయణరావుపేట, నాగారం, రంగాపురం, రంగాపురం కాలనీ గ్రామాల్లో కొత్తగూడెం నియోజకవర్గ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి జలగం వెంకట్రావు అన్ని గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజల వద్దకు వెళ్లి మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యే ఉన్నాడు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ మళ్లీ మీ ఆశీస్సులు కావాలి సింహం గుర్తుకు ఓటేసి నన్ను గెలిపిస్తే మళ్లీ చేసే అభివృద్ధిని ముందుకు తీసుకుపోతానని యువతకు ఉద్యోగ అవకాశాలు కోసం నూతన పరిశ్రమల కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు అభివృద్ధి కావాలా చందాలు దందాలు, దోపిడి, అరాచకం కావాలా ప్రజల ఆలోచించి మీ అమూల్యమైన ఓటుని సింహం గుర్తుకి వెయ్యాలని కోరారు. అభివృద్ధి జరగాలంటే జలగాన్ని గెలిపించాలని, పాల్వంచ మండలంలో ప్రజలు, మహిళలు, పూల జల్లులతో హారతి ఇస్తూ ఘన స్వాగతం పలుకుతున్నారు.



సీపీఐ(ఎం) అభ్యర్థి పిట్టల అర్జునుని గెలిపించండి

నవతెలంగాణ-చంద్రుగొండ

ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నటువంటి గిరిజనులకు, గిరిజనేతరులకు లక్షల ఎకరాల భూమిని సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న పార్టీ అభ్యర్థి పిట్టల అర్జున్‌ను గెలిపించాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ కోరారు. ఆదివారం మండలంలోని ఎర్రబోడు, మంగళబోడు, అయ్యన్నపాలెం, పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం నిర్వహించి ప్రజా వినిపించే సామర్థ్యం కలిగిన అభ్యర్థి అర్జున్ గెలిపించి అసెంబ్లీకి పంపించాలని, నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా ప్రజా సమస్యల పరిష్కారం కావాలన్నా ఎర్రజెండా తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి గెలుపుతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రామిరెడ్డి, మండల కమిటీ సభ్యులు వేణు రాజా, మోహన్ రావు, చారి, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, కంభం పార్టీ కాంతారావు, చల్లపల్లి రాజా, దాసరి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

ఇకనైనా తప్పుడు ప్రచారం మానుకోవాలి

నవతెలంగాణ-జూలూరుపాడు



మండలంలోని గంగారం తండా గ్రామంలో సీపీఐ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి పలు కుటుంబాలు చేరాయి అని తప్పుడు ప్రచారాన్ని సీపీఐ గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్య శంకర్ నాయక్ ఖండించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అయిపోయిందని వారు జీర్ణించుకోలేకే ఇలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, బీఆర్ఎస్ నాయకులు పై మండిపడ్డారు. ఇకనైనా తప్పుడు ప్రచారం మానుకోవాలని హితువు పలికారు.

సీపీఐ(ఎం) అభ్యర్థుల గెలుపుతోనే ప్రజా సమస్యలు పరిష్కారం

- జిల్లా నాయకులు కే.పుల్లయ్య

నవతెలంగాణ-అశ్వారావుపేట



తెలంగాణలో నేటికీ అపరిష్కృతంగా ఉన్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజా సంఘాలు బలపరుస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థులు అసెంబ్లీకి పంపడం ద్వారానే సాధ్యం అవుతుందని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, అశ్వారావుపేట నియోజక వర్గం కన్వీనర్, ఎన్నికల ఇంచార్జి కొక్కెరపాటి పుల్లయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేటలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. అభ్యర్థి అర్జున్ రావు పిట్టలతో ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కులు చట్టం లాంటి ప్రజాప్రయోజన చట్టాలు సీపీఐ(ఎం) ప్రజా ప్రతినిధులు పార్లమెంట్‌లో ఉన్నప్పుడే రూపొందాయి అని గుర్తు చేసారు. అభ్యర్థి అర్జున్‌ను అసెంబ్లీకి పంపడం ద్వారా ఈ ప్రాంతంలో అనేక సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి చిరంజీవి, మండల కమిటీ సభ్యులు ముళ్ళగిరి గంగరాజు, సోడెం ప్రసాద్, మడకం గోవిందు, తగరం జగన్నాధం, భద్రం, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

నవతెలంగాణ-మణుగూరు



తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గత అనేక సంవత్సరాలుగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలను మున్నురు కాపులు కోరడమైనది. కానీ ఇంతవరకు ఏ ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఈ సారి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణలో మున్నూరు కాపు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా మున్నూరు కాపు యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు సబ్సిడీ రుణాల పంపిణీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అభయ హస్తం చేర్చి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే అమలు చేస్తామని చెప్పడాన్ని స్వాగతిస్తు హర్షం వ్యక్తం చేస్తూన్నామని మున్నురుకాపు సంఘ నాయకులు వలసాల వెంకటరామారావు, నాయకులు గాండ్ల సురేష్, బొడ్డు ఏసు బాబు, వారాల వేణు, దాచేపల్లి శ్రీను, కుర్రి చలపతి రావు, పులిశెట్టి బాబు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయం

- బీఆర్ఎస్ నాయకుడు ఎడవల్లి నవీన్
- పెద్ద బంగారు జాల నుండి 30 కుటుంబాలు చేరిక

నవతెలంగాణ-పాల్వంచ

రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి ముచ్చటగా కల్వకుంట్ల చంద్రశేఖర్ గెలుస్తాడని కేసీఆర్‌తోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ నాయకులు ఎడవల్లి నవీన్ అన్నారు. ఆదివారం పాల్వంచ పెద్ద బంగారు జాల నుండి 30 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ నాయకులు ఎడవల్లి నవీన్ కుమార్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. నవీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ అని, కేసిఆర్‌కు హ్యాట్రిక్‌ను అందిచడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, దేశంలో ఎక్కడ లేనివిధంగా కెసిఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఈ పదిరోజుల ప్రతిఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి సుశీల, భూక్యా చంద్రశేఖర్, చాంద్ పాషా, సూర్య కిరణ్, తాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌కు ఘన స్వాగతం

నవతెలంగాణ-బూర్గంపాడు



భద్రాచలం పర్యటనకు వచ్చిన రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు సారపాకలోని ఐటీసీ పీఎస్పీడీ హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం లభించింది. ఆదివారం భద్రాచలంలో రోడ్ షోకు వచ్చిన మంత్రి కేటీఆర్‌కు సారపాకలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు బుకే అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తాతా మధు, భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | నవంబర్ 21-2023 | www.navatelangana.com

కప్పగంతల రాజకీయాలు

మారుతున్న సమీకరణాలు

- ఉత్కంఠ భరితంగా నేతలు
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే
- కొత్తగూడెంలో త్రిముఖ పోటీ



నవతెలంగాణ-పాల్వంచ

ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది రాజకీయ పార్టీల్లో మార్పులు చేర్పులు జోరందుకుంటున్నాయి. నేతలు ఒక పార్టీ నుంచి ఇంకొక పార్టీలోకి జంపింగ్ చేస్తున్నారు. పార్టీలో అత్యంత కీలకమైన ఎమ్మెల్యే వనమా మేనల్లుడు అయిన కొత్వాల శ్రీనివాసరావు ఇటీవల బీఆర్ఎస్‌ను వీడి హస్తం గూటికి చేరాడు. కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే సీటును ఆశించి భంగపడిన ఎడవల్లి కృష్ణ 14 ఏళ్ల వైరుధ్యాన్ని వీడి హస్తంకి గుడ్ బై చెప్పి కారెక్కారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అత్యంత నమ్మకస్తుడు, అనుచరుడు ఊకంటి గోపాలరావు పొంగులేటిని వీడి జలగం వైపు జంపు జిలాని అయ్యారు. ఇదంతా రెండు మూడు రోజుల వ్యవధిలోనే చోటు చేసుకోవడం నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు అతివేగంగా మారాయి.

మొదట కొత్తగూడెం సీటును కాంగ్రెస్ కాకుండా పొత్తులో భాగంగా సీపీఐకి కేటాయించడంతో సీటును ఆశించి భంగపడిన ఎడవల్లి కృష్ణ బీఆర్ఎస్‌లో చేరారు. సీటును సీపీఐకి కేటాయిస్తున్నారని నిర్ధారణ అయిందా అప్పటివరకు పోటీలో లేని జలగం వెంకట్రావు సడన్‌గా నామినేషన్ ఆఖరి రోజు ప్రత్యక్షమై ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతో నామినేషన్ దాఖలు చేయడంతో ఒక్కసారిగా నియోజకవర్గంలో రాజకీయ వేడి అలుముకుంది. అప్పటివరకు బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు తమ గెలుపు సునాయాసామని గంపెడు ఆశతో ఉన్నాడు. జలగం నామినేషన్ దాఖలు చేశాడో ఒక్కసారిగా ఉలిక్కిపడి సందిగ్ధంలో నెట్టబడ్డాడు. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సిపిఐ బరిలోకి దిగడం కాంగ్రెస్ ఓటు బ్యాంకు అత్యధికంగా ఉండడంతో సీపీఐ వర్సెస్ బిఆర్ఎస్ అభ్యర్థుల మధ్య పోటీ ఉంటుందని భావించారు. జలగం వెంకట్రావు చాప కింద నీరుల ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ గత ఎన్నికల్లో తాను చేసిన అభివృద్ధిని చూడండని ప్రచారం మొదలు పెట్టారు.

కొత్వాల శ్రీనివాసరావు గత మూడు పర్యాయాలుగా సొసైటీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ రాజకీయాలకు అతీతంగా వ్యవహరించడంతో బిఆర్ఎస్‌కు భారీ గండి పడినట్లు అయింది. పొంగులేటి అనుచరుడిగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న ఊకంటి గోపాలరావు కాంగ్రెస్ ను వీడి వెంకటరావు పక్షాన చేరడంతో వెంకట్రావుకు కొండంత బలం పెరిగినట్లు సమాచారం. ఇలా ప్రత్యర్థులు ఒక పార్టీ నుంచి ఇంకొక పార్టీకి మార్చుకోవడంతో రాజకీయ వేడి అలముకుంది. విజయంపై ఎవరికి వారే గెలుపు తమదేనంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

కొత్తగూడెంలో త్రిముఖ పోటీ

కొత్తగూడెం నియోజకవర్గంలో 30 మంది అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ ప్రధాన పోటీ ముగ్గురి మధ్యనే నెలకొని ఉంది. అధికార పార్టీ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థి సాంబశివరావు, జాతీయ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు మధ్యనే ప్రధాన పోటీ నెలకొని ఉంటుంది.

ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరు మృతి

నవతెలంగాణ-దుమ్ముగూడెం

రహదారిపై వెళుతున్న ద్విచక్ర వాహన దారున్ని వెనుక భాగం నుండి మరొక ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టిన సంఘటనలో ఓ వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... దుమ్ముగూడెం గ్రామానికి చెందిన ఎం.రామారావు (65) చత్తీస్గడ్‌లో జరిగే వారాంతపు సంతలలో చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తుంటాడు. ఆదివారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో టీఎస్ 28 ఈడీ 4629 అనే నెంబర్ గల స్ప్లెండర్ ద్విచక్ర వాహనంపై దుమ్ముగూడెం క్రాస్ రోడ్డుకు వస్తున్నాడు. అదే సమయంలో చత్తీస్గడ్ రాష్ట్రం తీగనపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు భద్రాచలం నుండి చర్ల వైపు టీఎస్ 28 సీ 7538 అనే ద్విచక్ర వాహనంపై అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ రామారావు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారు. ఈ సంఘటనలో రామారావు కాలు విరిగిపోవడంతో పాటు అక్కడిక అక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై కేశవరావు మృతదేహానికి పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే

నవతెలంగాణ-పినపాక

పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే పార్టీ జిల్లా నాయకులు వట్టం రాంబాబు, పినపాక ఎంపీపీ గుమ్మడి గాంధీ అన్నారు. ఆదివారం పినపాక మండలంలో పోడుభూములకు పట్టాలు పొందిన రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వట్టం రాంబాబు మాట్లాడుతూ పోడుభూములకు పట్టాలు మంజూరులో ఎమ్మెల్యే రేగా కాంతారావు తీవ్రంగా కృషి చేశారన్నారు. ఆ కృషిని పోడు పట్టాలు పొందిన ప్రతి ఒక్క రైతు గుర్తు పెట్టుకోవాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి రేగాను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, గిరిజన ప్రజాప్రతితులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ సభకు భారీ జన సమీకరణ

- ట్రాఫిక్ జామ్‌తో ఇబ్బంది పడ్డ ప్రయాణికులు

నవతెలంగాణ-ఇల్లందు

పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రోడ్ షో, కార్నర్ మీటింగ్‌లకు ప్రజలు భారీగా తరలివచ్చారు. పట్టణం, మండలం, కామేపల్లి, టేకుపల్లి, గార్ల, బయ్యారం మండలాల నుండి అత్యధికంగా పాల్గొన్నారు. మాజీ వైస్ చైర్మెన్ బీఆర్ఎస్ రాష్ట్ర నేత మడల వెంకట గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మెన్ ప్రస్తుత కౌన్సిలర్ మడత రమ ఆధ్యర్యంలో జనసమీకరణ చేశారు. డప్పు వాయిద్యాలు, బతుకమ్మ, బోనాలతో మహిళలు పెద్దయెత్తున పాల్గొన్నారు. 24 ఏరియా గ్రౌండ్‌లో మంత్రి హెలికాప్టర్ లాండ్ కాగానే ప్రచార రథం ద్వార రోడ్ షో నిర్వహించారు. వివిధ కూడళ్ళ నుండి రోడ్ షో జగదాంబ సెంటర్‌కు వస్తుండగా మోటర్ సైకిళ్ళ ద్వార వస్తున్న ర్యాలి సీతారామ థియేటర్ వద్దకు చేరుకుంది. దీంతో అప్రమత్తమైన పోలీసులు పక్కకు మళ్ళించారు. అదే సమయంలో ఇల్లందు డిపోకు చెందిన బస్ ఖమ్మం వెలుతుండగా భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో పోలీసులు బస్‌ను గల్లిలోకి పంపంచారు. సభ అయిపోయేంతవరకు అక్కడే ఉంచారు. దీంతో ప్రయానికులు ఇబ్బంది పడ్డారు. అనంతరం మంత్రి కేఆర్ ప్రచార వాహనం అక్కడకు చేరుకోగ అప్పటికే రోడ్డు పొడవునా ప్రజలతో నిండిపోయింది. జగదాంబ సెంటర్‌కు వాహనం చేరుకోవడానికి పోలీసులు శ్రమించారు.

ఇందిరాగాంధీ చేపట్టిన సంస్కరణలే దేశానికి శ్రీరామరక్ష

- డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ కొత్వాల

నవతెలంగాణ-పాల్వంచ

భారతదేశానికి ఇందిరాగాంధీ హయాంలో చేపట్టిన సంస్కరణలే దేశానికి శ్రీరామరక్ష అని కాంగ్రెస్ నాయకులు, డీసీఎంస్ వైస్ చైర్మెన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆదివారం పాత పాల్వంచలో కొత్వాల స్వగృహంలో నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి కొత్వాల పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రాణ త్యాగం చేసిన ఉక్కు మహిళా ఇందిరాగాంధీ అని కొత్వాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



హైదరాబాద్ జిల్లా జడ్జిగా భద్రాద్రి వాసికి పదోన్నతి

- పదోన్నతి పొందిన మండా వెంకటేశ్వరరావుకు ఘన సత్కారం
- సన్మాన సభలో పాల్గొన్న ప్రముఖ న్యాయమూర్తులు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన వరంగల్ సీనియర్ సివిల్ జడ్జి మండా వెంకటేశ్వర రావును ఘనంగా సత్కరించారు. వరంగల్ సీనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తూ, పదోన్నతి పొందిన ఆయన హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో జిల్లా జడ్జిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ చైర్మన్‌గా హైకోర్టు బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ న్యాయమూర్తి మండా వెంకటేశ్వరరావు భద్రాచలంలో పుట్టి పెరిగి, న్యాయవృత్తిని స్వీకరించి, ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా నియమితులై, అంచెలంచెలుగా ఎదుగుతూ సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొంది, న్యాయమూర్తిగా న్యాయ వ్యవస్థలో ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించారని కొనియాడారు. అతి పేద కుటుంబంలో జన్మించి, క్రమశిక్షణ, అకుంఠితదీక్షతో ముందుకు సాగుతూ పట్టువదలని విక్రమార్కుడిలా శ్రమించి, తన వృత్తిలో నిష్ణాతులుగా ప్రావీణ్యం పొంది, న్యాయమూర్తిగా నిష్కలమైన తీర్పులు వెలువరించి, కక్షిదారులు, అధికారుల మన్ననలు పొంది ఉన్నత స్థానానికి చేరుకున్నారని తెలిపారు.

మండా వెంకటేశ్వరరావు తన మాతృమూర్తిని గురించి, ఆమె స్ఫూర్తితోనే నేడు ఈ స్థాయికి చేరుకున్నట్లు తెలిపారు. ఎదిగిన కొడుకు ప్రయోజకుడిగా మారి, పలువురి మన్ననలు పొందడం పట్ల వెంకటేశ్వరరావు మాతృమూర్తి ఆనందపరవశులయ్యారు. ఈ సందర్భంగా సత్కారగ్రహీత మండా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తాను చిన్నతనం నుంచి ఎన్నో కష్టాలు పడుతూ, అత్యంత పేదరికం అనుభవించి, చిన్న కూలీగా పనులు నిర్వహించి, అతి కష్టం అనుభవిస్తూ ప్రతి పనిలో తన లక్ష్యాన్ని మాత్రం మరచి పోలేదని, ఉన్నత శిఖరాలను చేరుకోవడమే అంతిమ లక్ష్యంగా ముందుకు సాగానని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపుల్ సివిల్ జడ్జి భువనగిరి దేవరపల్లి నాగేశ్వరరావు, భద్రాచలం బార్ ప్రెసిడెంట్ కోట దేవదానం, హైకోర్టు న్యాయవాది కృష్ణమాచారి, సీనియర్ న్యాయవాదులు కృష్ణకుమార్, పీవీ.రమణరావు, బార్ అసోసియేషన్ సభ్యులు కొలిచిన నవీన్, ముత్యాల కిషోర్, గుడపర్తి నాగరాజు, కొడాలి శ్రీనివాస్, అక్తర్, సల్మాన్ రాజ్, రాము, కృష్ణకుమారి, అరుణశ్రీ, సంధ్య, అంజలి, సాధనపల్లి సతీష్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసగించేందుకు పోటీ చేస్తున్న అభ్యర్థులను ఓడించండి

- ఇండిపెండెంట్ అభ్యర్థి గుమ్మడి అనురాధ

నవతెలంగాణ-ఇల్లందు

నియోజకవర్గం భరిలో నిలబడిన రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులు గత ఎన్నికలలో గెలుపొందారు. ప్రజలను మోసం చేసి జెండాలు మార్చారు. అభివృద్ధి ముసుగులో మళ్లీ ప్రజలను మోసగించేందుకు ప్రజల వద్దకు వస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థిని డాక్టర్ గుమ్మడి అనురాధ ప్రజలను కోరారు. పట్టణంలోని డాక్టర్ గుమ్మడి అనురాధ ఎన్నికల క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎన్నికల ప్రచార గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాంతంలో అనేక వనరులు ఉండి అల్లుని నోట్లో శని ఉన్న చందంగా గెలిచిన ప్రజాప్రతినిధులు వ్యవహరించారని బయ్యారం ఉక్కు పరిశ్రమ, బయ్యారం పెద్ద చెరువు, సీతారామ ప్రాజెక్ట్, బొగ్గు నిక్షేపాల వనరులను నిరుపయోగంగా మార్చారు తప్ప శాశ్వత అభివృద్ధి కోసం ఎటువంటి ప్రయత్నాలు కొనసాగించలేదని అన్నారు. సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు యాకూబ్ షావళి, ఆర్ బోసు పాల్గొన్నారు.

హోరా హోరీ ఎన్నికల పోరు







మధిరలో దీటైన

పోటీ ఇస్తున్న సీపీఐ(ఎం)

నవతెలంగాణ-ముదిగొండ

తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్థానాలకు ఈనెల 30న ఎన్నికల జరగనున్నాయి. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు మధ్య రసవత్తర పోటీ నెలకొంది. నియోజకవర్గంలో ఐదు మండలాల 2.45 లక్షల ఓటర్లు ఉన్నారు. మధిరలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ(ఎం) పార్టీల నుండి అభ్యర్థులు బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ నుండి ప్రస్తుత ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క, అధికార బీఆర్ఎస్ పార్టీ నుండి లింగాల కమల్ రాజు, సీపీఐ(ఎం) నుండి కార్మికోద్యమ నాయకులు పాలడుగు భాస్కర్ మధిర తెరపై ఎన్నికల పోరులో పోటీ చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని గ్రామాలలో ఎవరికి వారే ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. మధిరలో హెూరాహెూరీగా ఎన్నికల పోరు నడుస్తుంది. మల్లు భట్టి విక్రమార్క ఇప్పటికే నియోజకవర్గంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నాలుగోసారి పోటీలో ఉన్నారు. ప్రత్యర్థి పార్టీ మల్లు భట్టిపై అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజు పోటీ చేసి మూడుసార్లు ఓటమి పాలయ్యారు. నాలుగోసారి పాత ప్రత్యర్థులే పోటీకి సై అంటున్నారు. ఢీ, అంటే ఢీ అంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. వీరిద్దరి మధ్య దీటైన పోటీ ఇస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ తనదైన శైలిలో చాకచక్యంగా ప్రజాక్షేత్ర ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఊరూరా ప్రజలు బ్రహ్మరథం పట్టి ఘనస్వాగతం చెప్తూ జేజేలు పలుకుతున్నారు. మల్లు భట్టి విక్రమార్క, లింగాల ప్రచారంలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ప్రజల్లోకి వెళుతున్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ మధిర నియోజకవర్గంలో గతంలో ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు మేలు చేసిన వారి అభివృద్ధి విజయాలు చెప్పుకుంటూ ప్రజా సమస్యలపై నిత్యం ప్రజా గొంతుకు ఉంటానంటూ వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థిపైన ఆ పార్టీల్లో ఉన్న కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల్లో వ్యతిరేకత కూడా కనపడుతుంది. గ్రామాల్లో ప్రచారానికి వచ్చిన సందర్భాల్లో భట్టి, లింగాలపై గ్రామాల్లో అక్కడక్కడ పలువురు విమర్శనస్త్రాలు గుప్పిస్తున్నారు. కాగా మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య వర్గ పోరు కొనసాగుతుంది. బీఆర్ఎస్ పరిస్థితి కూడా ఇంచుమించు అంతే ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులపై ఉన్న అసంతృప్తి, విమర్శలు ఆరోపణలు, ప్రజా వ్యతిరేకత మధిరలో సీపీఐ(ఎం)కు కలిసి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

భాస్కర్ విజయానికి కృషి చేయాలి

- సీఐటీయూ జాతీయ కోశాధికారి

మందడపు సాయిబాబు

నవతెలంగాణ-బోనకల్



సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గం అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయం కోసం కార్మికుల కృషి చేయాలని సిఐటియు జాతీయ కోశాధికారి మందడపు సాయిబాబు కోరారు. మండల కేంద్రంలో సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశం బోయినపల్లి వీరబాబు అధ్యక్షతన ఆదివారం జరిగింది. సమావేశంలో మందడపు సాయిబాబు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ మాట్లాడుతూ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న పాలడుగు భాస్కర్ కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించారన్నారు. కార్మికుల, అసంఘటితరంగ కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించి విజయం సాధించారన్నారు. కార్మిక సంఘం నాయకుడు మధిర నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడని తెలిపారు. కార్మికుల హక్కుల కోసం ఎవరు పోరాడుతున్నారు. ఆలోచించి ఓటు వేయాలని కార్మికులే ఓటు వేయటంతో పాటు మిగతా వారందరి చేత ఓట్లు వేయించాలని కోరారు. ఇటీవల సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శుల ఉద్యోగ భద్రత, అంగనవాడీ కార్యకర్తల, ఆశా కార్యకర్తల, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు పాలడుగు భాస్కర్ నిర్వహించారన్నారు. సీఐటీయూ కార్మికుల హక్కుల కోసమే నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కార్మికుల కోసం పనిచేసే భాస్కర్ కే ఓటు వేయాలని అప్పుడే పోరాటంలో విజయం దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో సీఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణపు వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా నాయకులు దొండపాటి నాగేశ్వరావు, గిరిజన సంఘం నాయకులు గుగులోత్ పంతు, కేవీపీఎస్ నాయకులు ఉప్పర్ల శీను, వివిధ రంగాలకు చెందిన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష నేతగా కేసీఆర్ గుండెల్లో వణుకు పుట్టించిన భట్టి విక్రమార్క

- ఏపీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి

నవతెలంగాణ-బోనకల్



ప్రపంచంలోనే కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని అద్భుతంగా నిర్మించామని గొప్పలు చెప్పుకున్న కేసీఆర్ కుంగుబాటుపై ఎందుకు మాట్లాడటం లేదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రశ్నించారు. మండల పరిధిలోనే సీతానగరం, పెద్ద బీరవల్లి, జానకిపురం, చిన్న బీరవల్లి, నారాయణపురం, రావినూతల, గార్లపాడు, రామాపురం గ్రామాల్లో కాంగ్రెస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ఆంధ్రప్రదేశ్ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీ హాజరై సంఘీభావం ప్రకటించి భట్టి విక్రమార్కను గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నోరు తెరిస్తే అద్భుత ప్రాజెక్ట్ అని గొప్పలు చెబుతున్న కేసీఆర్ కాళేశ్వరం కుంగుబాటుపై కేటీఆర్, హరీష్ రావులు ఇప్పుడు నోరు విప్పకపోవడం సిగ్గుచేటు అన్నారు. కాళేశ్వరం నిర్మాణం పేరిట లక్ష కోట్లు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన దోపిడీ అధికారంలోకి రాగానే కక్కిస్తామన్నారు. మేడిగడ్డ మాదిరిగానే అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు కుంగిపోతున్నాయని నీళ్లను నింపడానికి ఆ ప్రాజెక్టులు పనికిరావని జాతీయ సేఫ్టీ అధికారులు తేల్చి చెప్పారన్నారు. ఈ ప్రచార సభలలో టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, జిల్లా కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేను పక్కా లోకల్....

- ఇక్కడే పుట్టా.. ఖమ్మం గడ్డ పైనే పెరిగా..

- తుమ్మలపై తీవ్రస్థాయిలో మండిపడ్డ బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 24వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ఆదివారం రోడ్ షో నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మహిళలందరూ కలిసి హారతులతో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్‌ను ఆశీర్వాదం అందిస్తూ.. విజయ తిలకం దిద్ది బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వం అందించిన సంక్షేమం, పథకాలు, ఖమ్మంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ నేను మంత్రిగా ఉన్నప్పుడు కష్టపడి నా ప్రజలకు నేను ఖమ్మంలో చేసిన అభివృద్ధిని ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ఇదంతా అతను చేసిన అభివద్ధిగా ప్రచారం చేసుకుంటున్నాడని అన్నారు. పెద్దమనిషిగా ఉండి తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడని, మందికి పుట్టిన బిడ్డని తన బిడ్డ అని ముద్దాడుతున్నట్టుగా ఉందని తుమ్మలపై మండిపడ్డారు. నేను పక్కా లోకల్, ఇక్కడే పుట్టా.. ఖమ్మం గడ్డ పైనే పెరిగానని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పును కోల్లు నీరజ, కార్పొరేటర్లు, డివిజన్ సీనియర్ నాయకుడు రుద్ర ప్రదీప్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి ఎస్.కె.రెహమాన్, గోలి రామారావు, తాజ్ ఉద్దీన్, పల్లా రాజశేఖర్, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఇందిరాగాంధీ జయంతి

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని మండల పరిధిలో సాయిగణేశ్ నగర్ లోని పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ జిల్లా నాయకుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలోనే ఇందిరమ్మ రాజ్యం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అవాంఛనీయ సంఘటనకు పాల్పడితే కఠిన చర్యలు..

- సీఐ కంది జితేందర్ రెడ్డి, ఎస్ఐ రమేష్ కుమార్

- సమస్యాత్మక గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు

నవతెలంగాణ-కూసుమంచి

మండలంలోని పలు సమస్మాత్మక గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని కూసుమంచి సీఐ కంది జితేందర్ రెడ్డి, ఎస్సై రమేష్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో సమస్యాత్మక గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే పోచారం గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సమస్యాత్మ గ్రామాల్లో ఎటువంటి అల్లర్లు, గొడవలు, సృష్టించవద్దని పోలీస్ శాఖ నుంచి హెచ్చరించడం జరిగిందన్నారు. అలాగే ఎవరైనా కావాలని గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పు అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం,పాలేరు నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు తుషార్ కాంత మహంతి అన్నారు. మండల పరిధిలో పొన్నెకల్లులోని శ్రీచైతన్య యంత్ర విద్య కళాశాల భవనంలో ఏర్పాటు చేసిన పాలేరు నియోజకవర్గ స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లను అదివారం పరిశీలించారు. సీసీ టీవీలను పరిశీలించారు. ఈ సందర్భంగా తుషార్ కాంత మహంతి మాట్లాడారు. భద్రతా సిబ్బంది స్ట్రాంగ్ రూమ్ చుట్టూరా నిఘా పెట్టాలన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో ఆర్ఓ రాజేశ్వరీ,ఏఈఆర్ఓ రామకృష్ణ,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
11
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | నవంబర్ 21- 2023 | www.navatelangana.com

సమస్యల సుడిగుండం...



గడప గడపకూ కంకి కొడవలి

నవతెలంగాణ-లక్ష్మీదేవి పల్లి

కూనంనేని సాంబశివరావు విజయాన్ని కాంక్షిస్తూ ఆదివవారం మండలంలోని ప్రశాంతి నగర్ గ్రామంలో ఇంటింటి విస్తృత ప్రచారం కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ(ఎం), టీజేఎస్, కాంగ్రెస్ పార్టీ డీసీసీ జిల్లా మైనార్టీ సెక్రెటరీ ఎండీ.గౌస్ భాయ్, ప్రజపంథా పార్టీ నాయకుల అధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రహీం పాషా, ప్రవీణ్, ఉడత లక్ష్మి, సరూప, చంద్రమ్మ భాను, గిరి ఆంటీ, లక్ష్మీ విశాల, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-జూలూరుపాడు

జూలూరుపాడు మండల కేంద్రంలో సోమవారం ఉదయం 9 గంటలకు ఎంపీటీసీ మధుసూదన్ ఇంటి వద్ద కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్టు, కావున మండలంలో ఉన్న బూత్ లెవెల్ కార్యకర్తలు అందరూ తప్పకుండా హాజరుకావాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకట రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ కోరారు.



రాష్ట్రంలో బహుజనులదే రాజ్యాధికారం

- బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-వైరా

రాష్ట్రంలో బహుజనులు అధికారం చేపడతారని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆశా బావం వ్యక్తం చేశారు. ఆదివారం వైరా నియోజకవర్గ కేంద్రంలో బీఎస్పీ అభ్యర్థి బానోత్ రాంబాబు నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. హెలిప్యాడ్ వద్ద ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఎస్పీ అభ్యర్థులు జిల్లా నాయకులు స్వాగతం పలికారు. రోడ్ షోలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బీఎస్పీ అభ్యర్థి బానోతు రాంబాబు నాయక్ అభివాదం చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 30న జరగనున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బహుజనుల దే రాజ్యాధికారం అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామనీ తెలిపారు. మహిళలకు సంక్షేమ పథకాలు ఉద్యోగ అవకాశాలు అమలు చేస్తామని, మహిళలందరికీ ఉచితంగా వాషింగ్ మిషన్లు ఇస్తామన్నారు. ఏనుగు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ

- ముగ్గురికి గాయాలు

నవతెలంగాణ-ముదిగొండ



మండల పరిధిలో గోకినేపల్లి వద్ద ఆర్టీసీ బస్సును లారీ డ్రైవర్ మద్యం తాగి అతివేగం వచ్చి ఢీకొట్టడంతో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ముగ్గురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలవడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని గాయాలైన క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి ట్రాఫిక్కును క్లియర్ చేశారు.

బీటీపీఎస్ సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి శూన్యం

- ఆగమవుతున్న స్థానికుల బతుకులు
- వ్యాధులతో అవస్థలు
- సమస్యలతో సతమతం



నవతెలంగాణ-మణుగూరు

సింగరేణి ఓపెన్ కాస్ట్, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రభావిత ప్రాంత ప్రజలు, గ్రామాల అభివృద్ధికి నోచుకోక అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని, తమ గ్రామం అభివృద్ధి బాట పడుతుందని, జీవితాలు బాగుపడతాయని ఆశిస్తే చివరికి నిరాశే ఎదురవ్వడం వారి ఆవేదనకు కారణమవుతుంది. పారిశ్రామిక సంస్థలు ప్రారంభ సమయంలో ఇచ్చిన హామీలు ఏండ్లు గడుస్తున్న నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి గనులు కాలుష్యపు కోరలు చాచగా, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ బొగ్గు తరలింపుతో వస్తున్న, పైపు లీకేజీలతో గరళంగా మారుతున్న గోదావరి నీరు, నిత్య ప్రమాదాలతో గాలిలో దీపాలుగా మారిన ప్రజల ప్రాణాలు, పట్టింపు లేని పాలకుల తీరుతో నిత్య నరకం అనుభవిస్తున్నారు.

ప్రభావిత ప్రాంతాల ప్రజలు సమస్యలతో సాహసం చేస్తూ రోగాలతో అవస్థలు పడుతూ ఆర్థిక నష్టానికి గురవుతూ బతుకు జీవుడా అంటూ జీవిస్తున్నారు. అభివృద్ధి పేరిట తీసుకున్న స్థలాల్లో వెలసిన సంస్థలు ఇప్పుడు పట్టించుకోవడం లేదు. బీటీపీఎస్, సింగరేణి వల్ల వస్తున్న కాలుష్యం, లీకేజీ, బొగ్గు లారీల ప్రమాదాలతో, శ్వాస కోస వ్యాధులతో నిత్యం సతమతమవుతున్నారు. దిన దిన గండం నూరేళ్ల ఆయుషు' అన్న చందంగా వారి దుస్థితి మారింది. సింగరేణి ప్రజావిత గ్రామాలైన విప్పల సింగారం, పగిడేరు, మణుగూరు, రాజపేట, గాంధీనగర్, బీటీపీఎస్ ప్రభావిత ప్రాంతాలైన దమ్మక్కపేట, సాంబయ్య గూడెం, రామానుజవరం గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రాలేదు. సింగరేణిలో ప్రతిరోజు జరిగే బ్లాస్టింగ్లతో గాంధీనగర్, రాజపేట, పగిడేరు గ్రామంలోని నివాసాలు బీటలు వారుతున్నాయి. బ్లాస్టింగ్‌కు లేచిన దుమ్ము, దూళి ఇంటిలోని తాగునీటిపై చేరుతుంది. అక్కడ నీటిని తాగిన ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. మణుగూరు ఓసి నుంచి సింగరేణికి, సింగరేణి నుంచి బీటీపీఎస్‌కు బొగ్గు తరలిస్తున్న క్రమంలో లారీల వేగానికి వందల సంఖ్యలో ప్రజల ప్రాణాలు కోల్పోగా, వందలాది కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. బీటీపీఎస్ యాష్ పాండ్ లీకేజీతో గోదావరిలో బూడిద కలిసి కలుషితమవుతున్నాయి. వెలువడుతున్న వ్యర్థపదార్థాలు దమ్మక పేట, చిక్కుడు గుంట, సాంబాయిగూడెం నివాసాలపై పడటం, ఆ గాలిని పిలిచి శ్వాసకోస వ్యాధులతో పాటు చర్మ సంబంధిత రోగాలు, జ్వరాలు, ఎముకలకు సంబంధించిన వ్యాధులను తెచ్చుకుంటున్నామని గ్రామస్తులు కన్నీటి పర్యంతమవుతున్నారు. అయినప్పటికీ హెల్త్ క్యాంప్ నిర్వహించకపోవడం గమనార్హం.

ఉపాధి కల్పన నామమాత్రమే

బీటీపీఎస్‌లో డిగ్రీ నుంచి పీజీ చదివిన వాటితో పాటు నిరక్షరాశులకు రూ.300 నుంచి రూ.350 మించి రోజువారి వేతనం ఇవ్వకపోవడంతో వెట్టిచాకిరికి ప్రతిరూపంగా మారినట్లు అయింది. సబ్ కాంట్రాక్టర్ల ద్వారా స్థానికేతరులకే అవకాశం కల్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీటీపీఎస్ భూనిర్వాసితులకు జెన్కో శాశ్వత ఉపాధి కల్పించగా, ఆయా పరిసర ప్రాంతాల్లో నివాసం ఉండేవారు మౌలిక సదుపాయాలపై ప్రశ్నించిన ఫలితం ఉండటం లేదు. సింగరేణి ఓబి కంపెనీలతోపాటు ఇతర ప్రైవేట్ కంపెనీలో 70శాతం స్థానికులకే అవకాశం కల్పించాలని ఉన్న అవేవీ అమలు కావడం లేదని పగిడేరు, గాంధీనగర్, బుగ్గ, రాజ్ పేట, సాంబాయిగూడెం మణుగూరు యువకులు వాపోతున్నారు. ఇంత జరుగుతున్నా పాలకుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.



బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించండి : ప్రజాపంథా

నవతెలంగాణ-జూలూరుపాడు

ఈ నెల 30వ తారీఖున జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలను ఓడించాలని సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోతు కృష్ణ అన్నారు. జూలూరుపాడు మండలం వివిధ గ్రామాలలో పార్టీ కార్యకర్తలతో మండల కార్యదర్శి భానోత్ ధర్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశవ్యాప్తంగా కులాలు, మతాల మధ్య వైరుధ్యాల సృష్టించి పబ్బం గడుపుకుంటుందని అన్నారు.

పేదల హక్కుల కోసం పోరాడుతున్న మేధావులపై నాయకులపై ప్రశ్నించే వారిపై ఉపా చట్టాలు ప్రమాదకరమైన చట్టాలు అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు బనాయించి జైలకు పంపిస్తున్నారన్నారు. గతంలో గుజరాత్‌లో కూడా గోద్రా లాంటి ఘటనలు జరిగాయని మైనారిటీలు, ముస్లింలు, క్రిస్టియన్‌లు, గిరిజనులపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చాక పేదల కోసం దేశం కోసం దేశ కోసం చేయవలసిన కృషిని మానేసి కుల మతాల మధ్య వైరుధ్యాలు పెట్టి పబ్బం గడుపుకుంటున్నారని రాబోవు కాలంలో వీరి ఆటలు సాగవని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం కూడా బీజేపీ అడుగులకు మడుగులు ఒత్తుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రెండు పార్టీల వైఖరి ఒకటేనని వీటిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాలలో పార్టీ డివిజన్ నాయకులు వై.గోపాల్ రావు, మండల నాయకులు లింగాల వీరభద్రం, తాటి నరసింహారావు, జవహర్లాల్, వీరు, వెంకటేశ్వర్లు, నరసింహ రావు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ రోడ్ షో ఫెయిల్యూర్

- పనిచేయని సౌండ్ సిస్టం

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెంలో జరిగిన కేటీఆర్ రోడ్ షోలో అన్ని అపశ్రుతులు వినిపించాయి. కొత్తగూడెం చేరుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రసంగానికి అంతరాయం ఏర్పడింది. మైకులు సరిగ్గా పనిచేయలేదు. దీంతో కాస్త ఆగ్రహానికి గురైన కేటీఆర్ కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రపై నిప్పులు చేరిగారు. కేటీఆర్ అసహనానికి గురయ్యారు. వద్దిరాజుకు అక్షింతలు వేయడంతో ఆయన ఒక్కసారిగా వాహనం పై నుండి కిందికి దిగిన పరిస్థితి కనిపించింది. నియోజకవర్గం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు అసంతృప్తికి లోనయ్యారు. ఎమ్మెల్యే కుమారుడు రాఘవ సైతం అసహనానికి గురయ్యారు. పెద్ద ఎత్తున కేటీఆర్ ప్రోగ్రాం నిర్వహించి ప్రజలను ఆకర్షించేందుకు ప్రయత్నించిన రోడ్ షో ప్రోగ్రామ్ నిరాశ మిగిల్చింది. బీఆర్ఎస్ శ్రేణుల్లో అసంతృప్తికి దారితీసింది. ఏకంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పాల్గొన్న కార్యక్రమం నిరాశకు గురి చేయడంతో పార్టీ శ్రేణులు బిక్క మొఖం వేసుకున్నారు. రోడ్ షో పెద్దగా ఆకర్షించలేక పోయిందని, ఓటింగ్ సమయం సమీపిస్తున్న తరుణంలో ఇలాంటి సంఘటన నిరాశ కలిగించిందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఏది ఏమైనా రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పాల్గొన్న కార్యక్రమం ఫెయిల్ కావడం, ఎన్నికల బరిలో ఉన్న ప్రత్యర్థులకు జోష్ పెంచినట్టు తెలుస్తుంది.

నేడు మండలంలో ఎమ్మెల్యే మెచ్చా పర్యటన

నవతెలంగాణ-చంద్రుగొండ

అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు మండలంలో పర్యటించనున్నారని, ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని మండల బీఆర్ఎస్ పార్టీ కోరింది. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ సీతాయి గూడెం, మహ్మద్ నగర్, తిప్పనపల్లి, వెంకట ాపురం, సత్యనారాయణపురం, రేపల్లెవాడ, తుంగారం, శ్రీరాం పురం, తుంగారం, టేకులబంజర, సుంకర బంజర, జర్పులాతండా, గానుగపాడు, అన్నారంతండా గ్రామాల్లో పర్యటిస్తార న్నారు. ఎమ్మెల్యే పర్యటనలో బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల న్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు కొణకండ్ల వెంకటరెడ్డి, దార వెంకటేశ్వ రరావు, సంగొండి రాఘవులు, సయ్యద్ రసూల్, గాదె లింగయ్య, గుగులోత్ రమేష్, చాపలమడుగు రామరాజు, కళ్లెం వెంకటేశ్వర్లు, అంచ క్రిష్ణ, వైస్ ఎంపీపీ నరుకుల సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, శీను తదితరులు పాల్గొన్నారు.

మధిరలో ఎర్రజెండా హ్యాట్రిక్

- సీపీఐ(ఎం) శాసనసభ పక్ష నేతగా వ్యవహరించిన బోడెపూడి వెంకటేశ్వరరావు
- బోడెపూడి వారసుడుగా 'పాలడుగు' రంగ ప్రవేశం





నవతెలంగాణ-బోనకల్

మధిర శాసనసభ్యునిగా సీపీఐ(ఎం) నుంచి గెలుపొందిన బోడెపుడి వెంకటేశ్వరరావు, మూడుసార్లు ఓడిపోయిన అనంతరం మూడుసార్లు విజయం సాధించి రైతు బాంధవుడుగా ఖ్యాతి పొందాడు. బోడెపుడి వెంకటేశ్వరరావు రాజకీయ జీవితంపై నవతెలంగాణ ప్రత్యేక కథనం.

మధిర మండలం తొండల గోపారంలో జన్మించిన బోడెపుడి వెంకటేశ్వరరావు వైరా మండలం గండుగులపాడు గ్రామంలో స్థిరపడ్డారు. 1967లో జరిగిన మధిర అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థిగా బోడెపుడి వెంకటేశ్వరరావు తొలిసారి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి దుగ్గినేని వెంకయ్య చేతిలో బోడెపుడి వెంకటేశ్వరరావు ఓడిపోయారు. కాంగ్రెస్ అభ్యర్థికి 26,076 ఓట్లు రాగా, బోడెపుడికి 15, 672 ఓట్లు వచ్చాయి. దీంతో 10, 404 ఓట్ల మెజార్టీతో వెంకయ్య గెలుపొందారు. 1972లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రెండోసారి బోడెపుడి వెంకటేశ్వరరావు పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో దుగ్గినేని వెంకట్రావమ్మ చేతిలో బోడెపుడి ఓడిపోయారు. కాంగ్రెస్ అభ్యర్థికి 40,799 ఓట్లు రాగా, బోడేపూడికి 23, 457 ఓట్లు వచ్చాయి. దీంతో 17,342 ఓట్ల తేడాతో బోడెపుడి ఓటమి చెందారు. 1978 ఎన్నికల్లో జనతా పార్టీ పోటీ చేయగా కాంగ్రెస్ ఐ అభ్యర్థి బండారు ప్రసాద్ గెలిచారు. 1983లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి సీపీఐ(ఎం) అభ్యర్థిగా బోడెపుడి వెంకటేశ్వరరావు పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శీలం సిద్ధారెడ్డిపై మరోసారి బోడెపుడి వెంకటేశ్వరరావు ఓడిపోయారు. కాంగ్రెస్ అభ్యర్థికి 38,338 ఓట్లు రాగా, బోడెపుడి వెంకటేశ్వరరావుకు 27,151 ఓట్లు వచ్చాయి. దీంతో 11,187 ఓట్ల తేడాతో బోడెపుడి ఓడిపోయారు. తెలుగుదేశం పార్టీలో ఏర్పడిన సంక్షోభంతో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు రెండేళ్లకే అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళ్లారు. 1985లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం మద్దతుతో పోటీ చేసిన సిపిఎం అభ్యర్థి బోడెపుడి వెంకటేశ్వరరావు తొలిసారిగా విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో బోడెపుడి వెంకటేశ్వరరావుకి 51,104 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి శీలం సిద్ధారెడ్డికి 42, 036 ఓట్లు వచ్చాయి. దీంతో 9, 068 ఓట్ల మెజార్టీతో బోడెపూడి వెంకటేశ్వరరావు తొలి విజయం నమోదు చేశారు. 1989 ఎన్నికల్లో బోడేపూడి వెంకటేశ్వరరావు సిపిఎం అభ్యర్థిగా పోటీ చేసి రెండోసారి విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో బోడేపూడి వెంకటేశ్వరరావుకి 62,858 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి శీలం సిద్ధారెడ్డికి 55, 381 ఓట్లు వచ్చాయి. 7,027 ఓట్ల మెజార్టీతో బోడెపూడి విజయం సాధించారు. 1994 ఎన్నికల్లో టిడిపి మద్దతుతో మూడోసారి పోటీ చేసిన బోడెపూడి మరోసారి విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో బోడేపూడి వెంకటేశ్వరరావుకి 68, 578 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి శీలం సిద్ధారెడ్డికి 59, 417 ఓట్లు వచ్చాయి. దీంతో 9,161 ఓట్ల మెజార్టీతో బోడెపూడి వెంకటేశ్వరరావు విజయం సాధించారు. సిపిఎం శాసనసభ పక్ష నేతగా బొడెపూడి వెంకటేశ్వరరావు కొనసాగారు. బోడెపూడి1997 ఆగస్టు 5న మృతి చెందారు. మూడుసార్లు గెలుపును, మూడుసార్లు ఓటమిని సొంతం చేసుకున్న బొడేపూడి రైతు బాంధవుడుగా మధిర నియోజకవర్గంలో పేరుగాంచారు.

ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలలో బోడేపూడి వారసుడిగా విద్యావేత్త, కార్మిక వర్గ పోరాట నాయకుడు, దళిత మేధావి, సుదీర్ఘ కాలం పాటు రాజకీయ అనుభవం కలిగిన ప్రజా నాయకుడిగా ఎదుగుతున్న పాలడుగు భాస్కర్ రాజకీయ రంగ ప్రవేశం చేశాడు. తనను గెలిపిస్తే తాను బోడేపూడి వారసత్వాన్ని కొనసాగిస్తానని, తనను గెలిపించాలని పాలడుగు భాస్కర్ మధిర నియోజకవర్గ ఓటర్లను కోరుతున్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థులకు మా ఊరు మా మేనిఫెస్టో



నవతెలంగాణ-కారేపల్లి

బొగ్గు గనుల పుట్టినిల్లు సింగరేణి(కారేపల్లి) గ్రామ అభివృద్ధిని కోరుతూ సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్‌రెడ్డి "మా ఊరు మా మేనిఫెస్టో" పేరుతో రూపొందించిన కరపత్రాన్ని కారేపల్లి మండల పర్యటనకు వచ్చిన సీపీఐ(ఎం) వైరా నియోజకవర్గ అభ్యర్థి భూక్యా వీరభద్రంకు అందజేశారు. బొగ్గు గనుల పుట్టినిల్లుగా సమస్యలతో సతమతమవుతుందని ఎమ్మెల్యేగా ఎన్నికైతే సింగరేణి గ్రామంను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరిచేందుకు నూతన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సురేందర్‌రెడ్డి కోరారు. దీనిపై స్పందించిన భూక్యా వీరభద్రం సింగరేణి కాలరీస్, మాధారం డోలమైట్ ప్రభావిత ప్రాంతాల సమస్యలపై సీపీఐ(ఎం) పోరాటాలు చేసిందన్నారు. నిర్వాసితులకు ఉద్యోగాలతో పాటు మండల కేంద్రమైన సింగరేణికి సీఎస్ఆర్, షేఫ్ నిధులు రాబట్టటానికి చేసిన పోరాటంలో సీపీఐ(ఎం) ముఖ్యభూమిక పోషించిదని గుర్తు చేశారు. సింగరేణి గ్రామానికి సంబంధించిన పది అంశాలతో కూడిన మా ఊరు మా మేనిఫెస్టోను పూర్తి న్యాయసమ్మతమైనదని దీనిని అమలు చేయటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోత్ బన్సీలాల్, సీపీఐ(ఎం) నాయకులు మూడ్ శోభన్, మెరుగు సత్యనారాయణ, కొండెబోయిన నాగేశ్వరరావు, కే.నరేంద్ర, భాగం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుకుని అసెంబ్లీకి పంపండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్



నవతెలంగాణ-కూసుమంచి

ప్రజా సమ స్యలపై నిత్యం పోరాడుతూ ప్రజల హక్కులకై తన వాణిని చట్టసభల్లో వినిపించే దమ్ము ధైర్యం, ఉన్న వ్యక్తి తమ్మేని వీరభద్రం అని, అలాంటి గొంతుకను అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుదర్శన్ కోరారు. ఆదివారం మండలంలోని నేలపట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రంతో పాల్గొని మాట్లాడుతూ... పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా పాలేరు సమస్యలపై పాలేరు సస్యశ్యామలం కోసం దుమ్ముగూడెం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా గోదావరి జిల్లాలను పాలేరు జలాశయంలో కలపాలని పాదయాత్ర నిర్వహించిన మహా నాయకుడు తమ్మినేని అన్నారు. ప్రభుత్వాల మెడలు వంచైనా సరే మన కోసం, చట్టాలు తీసుకురాటంలో ముందు ఉంటారని, అలాంటి గొంతుకను రానున్న ఎన్నికల్లో మొదట గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఆయన కోరారు.

ఎమ్మెల్యే కందాళతోనే మేము

- జుజ్జుల్ రావు పేటలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన యువత
- ఎన్నో సేవా కార్యక్రమాలు చేశా
- ఎమ్మెల్యే కందాళ



నవతెలంగాణ-కూసుమంచి

పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు, బిఆర్ఎస్ చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మేము కందాళ వెంటే ఉంటామని మండలంలోని జుజ్జుల్ రావుపేట గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన యువకులు ఆదివారం ఎమ్మెల్యే కందాళ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాళ మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఏ గ్రామం నుంచి అయినా ప్రజలకు సహాయం ఉందంటే ఆ ఇంటికి పెద్ద కొడుకు లెక్క సహాయ సహకారాలు అందించానని, నేను చేసిన సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై యువత పార్టీలో చేరటం సంతోషకరమని, ఎమ్మెల్యే కాకముందు కూడా నేను ఎన్నో సేవా కార్యక్రమం చేశానని, కానీ ఏనాడు కూడా నేను చేసిన పని గురించి చెప్పుకోలేదని, ఇలాంటి సేవా కార్యక్రమాలు చిన్నతనం నుండి అలవాటుగా వచ్చిందని చేసిన పని చెప్పుకునే అలవాటు తనకు లేదని ప్రజలు ఆనందంగా ఉంటేనే నేను సంతోషంగా ఉంటానని ఆయన అన్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కందాళకే మా పూర్తి మద్దతు : మాదిగ జేఏసీ నాయకులు

మాదిగ జేఏసీ పాలేరు నియోజకవర్గ ఇంచార్జి కిన్నెర ప్రవీణ్‌తో పాటుగా నాలుగు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు మండల కేంద్రంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరినారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

శుభకార్యాలయాలకు హాజరైన కందాళ

మండల కేంద్రంలోని విజయరామ ఫంక్షన్ హాల్లో మండలంలోని గైగోళ్ళపల్లి గ్రామానికి చెందిన ముదిరెడ్డి చంద్రా రెడ్డి కుమార్తె వివాహ వేడుకకు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి హాజరై నూతన దంపతులు ఆలేఖ్య రెడ్డి-నిఖిల్ రెడ్డి లను ఆశీర్వదించారు. అనంతరం మండల కేంద్రంలో బారి రమేష్ కుమార్తె-కుమారుని నూతన పట్టు వస్త్రాలంకారణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు చేసింది శూన్యం

- కోరేగడ్డ నిర్వాసితులు, వరద బాధితుల సమస్యలపై పోరాడిన సీపీఐ(ఎం)ని గెలిపించండి
- సీపీఐ(ఎం) ప్రచారం ఉధృతం



నవతెలంగాణ-చర్ల

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చర్ల మండల ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు చేసింది శూన్యమేనని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య విమర్శించారు. చర్ల మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యల్లో ఏ ఒక్క సమస్య నైనా పరిష్కారం చేశారా పరిష్కారం చేస్తే బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) ప్రశ్నించింది. కోరేగడ్డ నిర్వాసితులకు నష్టపరిహారం కోసం పోరాటం చేసిన పార్టీ సీపీఐ(ఎం) ఒక్కటేనని ఆయన గుర్తు చేశారు. రైతుల నోటికాడ బువ్వను లాక్కునే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించాలని విజ్ఞప్తి చేశారు. గోదావరి వరద బాధితుల కోసం సీపీఐ(ఎం) మాత్రమే పోరాటం చేస్తుందని అధికార బీఆర్ఎస్ ఎంపీ, ఎమ్మెల్సీలు మంత్రులు, కోరెగడ్డ నిర్వాసితుల సమస్యలు కానీ, వరద బాధితుల సమస్యలు కానీ ఎందుకు పట్టించుకోలేదు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. స్థానిక కాంగ్రెస్, ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని నిలదీయడంలో నియోజకవర్గానికి నిధులు సాధించటంలో పూర్తిగా విఫలం చెందారని ప్రభుత్వాన్ని ప్రశ్నించడం చేతగాని అసమర్థుడికి ఓటు వేస్తే ఓటు విలువ తగ్గిపోతుందని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే కానీ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కానీ చర్ల మండలంలో మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను డాక్టర్లను వైద్య సిబ్బందిని నియమించటం చేతగాని అసమర్థ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ ఎంపీ, ఎమ్మెల్సీలని వారితో సమానంగా కాంగ్రెస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే కూడా వైద్య సమస్యని పట్టించుకో లేదని ఇటువంటి అసమర్థులకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని కారం పుల్లయ్య పేర్కొన్నారు. రాజకీయ విలువలకు కట్టుబడి ఓట్లేసిన ప్రజలకు జవాబుదారీతనంతో పని చేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థిని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థి కారం పుల్లయ్య గెలుపును కాంక్షిస్తూ పూసుగుప్ప, వద్దిపేట, ఉంజు పల్లి, సత్యనారాయణపురం, కలివేరు, చర్ల వారపు సంతలో, సుబ్బంపేట, కత్తి గూడెం, జిపి పల్లి, చింతకుంట, ఆనంద కాలనీ, తదితర గ్రామాలలో రోడ్ షో పాదయాత్ర సభలు, సమావేశాలు వంటి కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మాచారి, మండల కార్యదర్శి కారం నరేష్, జిల్లా మండల నాయకులు రేపాకుల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు దొడ్డి హరినాగ వర్మ, మచ్చ రామారావు, పొడుపుగంటి సమ్మక్క, పామర్రు బాలాజీ, తాటి నాగమణి, సత్రం పల్లి సాంబశివరావు, కొమరం కాంతారావు, జోగారావు, టి.కృష్ణ, శ్యామల వెంకటేశ్వర్లు, మడివి రమేష్, వరలక్ష్మి, సీతయ్య, కనితి రామారావు, పూసగుప్ప మాజీ సర్పంచ్ రామకృష్ణ, సత్యనారాయణపురం మాజీ సర్పంచ్ తాటి సరోజినీ, మాజీ ఎంపీటీసీ సోంది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

